## కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



8లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 5, మే, 2023 16 పేజీలు





# దారితప్పుతోంది సార్



పోలీస్‌శాఖకు మచ్చ తెస్తున్న కొందరు అధికారులు

ఫ్రెండ్లీ పోలీస్‌కు అర్ధం మారుస్తున్న వైనం

నింధితులతో కలిసి అక్రమ కేసులకు ఉత్సాహం

పోలీస్ కమీషనరేట్ ఆశయాలకు యథేచ్ఛగా కళంకం

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త : దేవుడు కరుణించినా పూజారి కరుణించని విధంగా మారింది గ్రేటర్ వరంగల్ పోలీస్ కమీనరేట్ పరిధిలోని పోలీసుల పని తీరు. నలుగురికి న్యాయం చేయాల్సిన పోలీసులే వంకర బుద్దితో వ్యవహరించడంతో పోలీసులపై విశ్వాసాన్ని ప్రజలు కోల్పోవాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అధికారులకు స్నేహ పూర్వకంగా మారుతుంది.

2 లో..









# దారితప్పుతోంది సార్

(మొదటి పేజీ తరువాయి..)

కమీషనరేట్ పరిధిలలోని కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ చిన్న సమస్యకైనా నెలల కొద్ది తిరగాల్సిన పరిస్థితి కనపడుతుంది. సెటిల్మెంట్లల్లో నిందితులకు చేయూత నిచ్చేవారు కొందరు, వ్యక్తి గత సంబంధాలతో మరి కొందరు పోలీస్ శాఖకు కళంకాన్ని తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీసు అధికారుల తీరుతో భాధితులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్లో భూవివాదంలో ఆరు మాసాల కావస్తున్న న్యాయం జరగక పోవడం పై స్దానికంగా చర్చ నీయాంశం మారింది. నగరంలోని మరో పోలీస్ అధికారి ఏకంగా హైకోర్టులో ఉన్న భూవివాధంలో కబ్జాదారుడికి చేయూతనిస్తూ అసలు బాధితునికి అన్యాయం చేయడంతో ఆ బాధితుడు ఏకంగా పోలీసులపై డిఐజికి పర్యాదు చేయాల్సిన పరిస్దితి ఏర్పడింది.

**సిపి ఆధర్శాలకు తూట్లు:**

తాజాగా వరంగల్ పోలీస్ కమీషనర్ భూ వివాథంలో సంస్థాగతంగా విచారణ జరిపి నగరంలోని కొందరు ఇన్స్పెక్టర్లపై సస్పెన్స్ వేటు వేయగా మరి కొందరు ఇన్స్పెక్టర్లపై బదిలీ వేటు వేస్తున్నారు. ఇక భూ వివాధాల్లో దొరికిన కభ్జాదారులను మాత్రం పోలీస్ స్టైల్లో విచారణ జరపి జైళ్లకు పంపుతున్నాడు. దీనితో నగరంలో భూవివాధాల్లో ,చొరవ తీసుకోవాలంటే రౌడీ షీటర్లు, కభ్జాదారుల గుండెల్లో వణుకు పుడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే ఈ భయం స్వీయ పోలీస్ శాఖలో కనిపించడం లేదని తాజాగా పోలీస్ శాఖలో ఇటు స్థానికంగా గుస గుసలు వినిపిస్తున్నాయి. పోలీసులు అంటే ఇలా ఉండాలని చూపించిని పోలీస్ కమీషర్కు సామాన్య ప్రజలు పాలాభి షేకాలతో బ్రహ్మరథం పడుతుంటే కొందరి పోలీసు అధికారుల తీరుతో సిపి ఆదర్శం నీరుకారే ప్రమాదాలు ఏర్పడుతున్నాయి.

**నిందుతులకు రెడ్ కార్పెట్:**

భూవివాధాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ ఆధేశాలు కోందరు పోలీస్ అదికారులు వరంగా మార్చుకుంటున్నారు. భూవివాధాంలో పిర్యాదు రావడమే ఆలస్యం ఇరువర్గాలో ఎవరి వైపు న్యాయం ఉందో అని చూడకుండా ఎవరి వైపు ఎంత బలం ఉందో అని మరీచూస్తూ న్యాయం చేస్తున్నారు. నిందులకు రెడ్ కార్పెట్ వేసి భాధితులను గంటల కొద్ది నిలబెట్టి తమదైన శైలీలో కౌన్సిలింగ్ పేరుతో వార్నింగ్లు ఇస్తున్నారు. ఎస్సై స్థాయి అధికారి విచారణ పేరుతో వేదిస్తుంటే సిఐ ఎసిపి స్థాయి అధికారులు ఫోన్లు చేసి మరీ ఠాణాకు రమ్మంటూ పరోక్షంగా భయ బ్రాంతులకు పాల్పడుతున్నారని కొందరు బాధితులు వాపోతున్నారు. కభ్జాలు జరుగుతున్నాయని బాదితులు సిఐకి పిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని ఎసిపి దగ్గరికి వెళ్తే అక్కడా అదే పరిస్థితి ఎదరు కావడంతో సిపిని కలవడానికి వెళ్తే అక్కడా ఏకంగా రెండు నెలల వరకు భాదితుల క్యూ లైన్ ఉండడంతో భాదితులకు దిక్కుతోచని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐలు పట్టించుకుంటే కమీషనరేట్లో రెండు నెలల క్యూ ఉండేది కాదని వరంగల్ పోలీస్ కమీషనర్ మొదట ఇంటిని చక్కబెదితేనే సిపి ఆశయం ఆటంకం లేకుండా నెవేరుతుందని కొందరు మేదావులు, సామాజిక వేత్తలు ప్రజా సంఘాల నాయకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరణ



**హసన్పర్తి ప్రభాతవార్త మే 04:**

హసన్పర్తి మండలంలోని కస్తూర్బా విద్యాలయం దగ్గర మండల సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల త్యాగాలతో పని గంటలు తగ్గాయని అన్నారు. అమెరికాలోని చికాగో నగరంలోని వేలాది మంది కార్మికులు ఉద్యమం చేసి 18 గంటల పని దినాలను తగ్గించి ఎనిమిది గంటల పని దినాలను కోసం పోరాడారని కనీస వేతనాలు ఈఎస్ఐపిఎఫ్ పని భద్రత కావాలని జరిగిన పోరాటంలో వందలారి మంది కార్మికులు గాయపడ్డారని యాజమాన్యాలు జరిపిన కార్మికుల్లో కార్మిక నాయకులు ప్రాణాలు కోల్పోయిన ఫలితంగానే నేడు ఎనిమిది గంటల పని విధానం కనీస వేతనాల చట్టం ఈఎస్ఐ చట్టం బోనస్ చట్టం వచ్చాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి వాటిని తుంగలో తొక్కే విధంగా నేడు 12 గంటల పని విధానాన్ని తీసుకొస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమాల చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వనజ, వాణి, బాబు, అనిషా, వెంకన్న, రమ, లత, శ్రీధర్, రమేష్, కనుక స్వామి, మౌనిక, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

### నగర మేయర్ గుండు సుధారాణి, ఉప మేయర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

పారిశుద్ధ్య సిబ్బందికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిరాన ఎల్లవేళలా అండగా ఉంటూ వారి ఆర్థిక పరిపృష్టికి పాటుపడుతున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఇందులో భాగంగా మేడే కానుకగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ పారిశుద్ధ్య సిబ్బందికి వేతనంలో రూ.1000 పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణంలో పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు చేసిన క్షీరాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ గుండు సుధారాణి, ఉప మేయర్ రిజ్వానా షమీం, మసూద్ పాల్గొని పారిశుద్య సిబ్బందితో కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను కలిసిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్

**ఖమ్మం, మే 04, ప్రభాతవార్త:**

స్థానిక ఐడిఓసీలోని కలెక్టర్ చాంబర్లో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన జి. దుర్గా ప్రసాద్ జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ను గురువారం మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పురోగతిలో ఉన్న నేషనల్ హైవే ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని పీడికి సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఖమ్మం మేనేజర్ దివ్యలు ఉన్నారు



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### కలెక్టరేట్లో పిచ్చి మొక్కలను తొలగించిన కలెక్టర్ విపి. గౌతమ్



**ఖమ్మం, మే 04, ప్రభాతవార్త:**

కార్యాలయం, పరిసరాలు పరిశుభ్రంగా ఉచాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఐడిఓసీలో అధికారులు, సిబ్బంది చేపట్టిన కార్యక్రమంలో కలెక్టర్ విపి.గౌతమ్ ఐడిఓసీ ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం కార్యాలయం పనివే ళలు ప్రారంభానికి ముందు ఐడిఓసీ ఆవరణ, కార్యాలయం లోపన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమకాన్ని చేపట్టాలన్నారు. పని ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడి పనిపై ద్యాస పెరుగుతుందన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మన పని మనమే శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అలాగే మనం ఎక్కువ సమయం పనిచేసే కార్యాలయాన్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వచ్చే డెంగ్యూ సీజన్ కావున పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవన్నారు. ప్రభుత్వం విధులు నిర్వహించి సౌకర్యాల కల్పన చేస్తుందని, అట్టి సౌకర్యాలను మనం సధ్వినియోగం చేసుకు ంటూ కాపాడుకోవాలన్నారు. అనంతరం ఐడిఓ సీలో వివిధ కార్యాలయాలు పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి కార్యాల యం తప్పనిసరిగా ఈ- ఆఫీస్ ద్వారా ఫైళ్ల నిర్వహణ సులభతరమే కాక, సురక్షితంగా ఉంటాయని తెలిపారు. పాత ఫైళ్లను నిబంధ్నల మేరకు ఖండనము చేయాలని, అవసరం లేని ఫైళ్లను వారం లోగా తొలగించాలన్నారు. పాత ఫైళ్లలో డెస్ట్ ఏర్పడితే అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. వారంలోగా తిరిగి తనిఖీకివచ్చేలోపు రన్నింగ్ ఫైళ్లు నిబంధనల మేరకు భద్రపరచాల్సిన ఫైళ్లు మాత్రమే ఉండా లన్నారు. కార్యాలయం లోపల మంచి వాతా వరణం ఉండాలని, పరిశుభ్రతను పాటిం చాలన్నారు. ఈ సందర్భంగా ఐడిఓసీలో నాటిన మొక్కలలో వున్న పిచ్చి మొక్కలను తొల గించారు. పాల్గొన్న వివిధ శాఖల అధికారు లను, సిబ్బందిని ఇదే స్పూర్తిని కొనసాగిం చాలని అ భినందించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, జిల్లా రెవె న్యూ అధికారిణి ఆర్. శిరీష, జిల్లా అధికారి శ్రీని వాసరావు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

### జెడ్పిటిసి వంగ రవి

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 04:**



హుస్నాబాద్లో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని జెడ్పిటిసి వంగ రవి పిలుపునిచ్చారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 5న జరిగే హుస్నాబాద్లో ఎమ్మెల్యే సతీష్ బాబు ఆధ్యర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి అనంతరం హుస్నాబాద్ డిపో ప్రక్కన క్రేడా మైదానంలో భారీ బహిరంగ సభకు భీమదేవరపల్లి మండల పరిధిలోని యువకులు మహిళలు ప్రజాప్రతినిధులు మహిళా సంఘం నాయకురాలు యువతులు కార్మికులు రైతు సమన్వయ సమితి సభ్యులు టిఆర్ఎస్ యువజన కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ఛలో భద్రాచలం

**భద్రాచలం ప్రభాతవార్త:**

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర మూడవ మహాసభలకు భద్రాచలం ముస్తాబయింది. మే 5, 6 తేదీల్లో భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ మహాసభలు జరగనున్నాయి. బుధవారం నుంచి రేలాపండుం ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం కాగా, శుక్ర, శనివారాల్లో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నారు. రాష్ట్ర మహాసభల నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వేదికను సిద్ధం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు ఈ మహాసభకు హాజరుకానున్నారు. ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ, స్వయం పాలన హక్కులకై పోరాటంతో ఏర్పడిన తెలంగాణ ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ, స్వయం పాలన హక్కులకై పోరాటంతో ఏర్పడిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం భద్రాచలంలో మూడవ రాష్ట్ర మహాసభలను జరిపి భవిష్యత్తు పోరాటాల నిర్వహించుటకై కార్యచరణను రూపొందించేందుకు సమయతమవుతున్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం బహిరంగ సభల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి భద్రాచలం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. బహిరంగ సభ సాయంత్రం 5 గంటలకు జూనియర్ కళాశాల గ్రౌండ్లో ప్రారంభమవుతుంది. ఈ మహాసభకు సభాధ్యక్షులుగా టిఎజిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపి డాక్టర్ మీడియం బాబురావు వ్యవహరిస్తున్నారు. బాగా ముఖ్యఅతిధులుగా ఆదివాసీ అధికర్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందా కారత్, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, టిఎజిఎస్ రాష్ట్ర కార్యదర్శి తోడసం భీంరావు, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, టిఎజిఎస్ రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, టిఎజిఎస్ రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పాయం రవివర్మ, టిఐటిఎస్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, తదితరులు హాజరవుతున్నట్లు టీఏజీఎస్ నేతలు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త
క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా అమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సానబోయిన రాజ్‌కుమార్ రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలలో వేసవి రెజ్లింగ్ శిక్షణా శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ఆటలు భవిష్యత్తులో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. పట్టుదలతో క్రమశిక్షణతో ఆటలు ఆడితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవి రెజ్లింగ్ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెజ్లింగ్ క్రీడలు నలమల్ల యుద్ధంలో ఆడుతారన్నారు. ఈ శిబిరం వరంగల్ జిల్లా యువజన క్రీడాధికారి ఇందిరా ఆదేశాల మేరకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ కోశాధికారి దేవేందర్, కూస శ్రీకాంత్, యాదగిరి సుధాకర్, రమేష్, యశ్వంత్, కార్తిక్, శ్రీకాంత్ ప్రమోద్, రెజ్లింగ్ కోచ్ ఇటుకాల తదితరులు పాల్గొన్నారు.

## సిఇఐఆర్ యాప్ ద్వారా పోయిన ఫోన్ అప్పగింత



నర్సంపేట, మే 4, ప్రభాతవార్త
మండలంలోని బాంజిపేట గ్రామానికి చెందిన భీమగాని రాజశేఖర్ గ్రామస్తుడు గత నెల 13న నర్సంపేటకు వస్తూ మార్గ మధ్యలో తన మొబైల్‌ను పోడగొట్టుకోగా పోలీస్‌స్టేషన్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ యాప్ ద్వారా పోయిన మొబైల్‌ను తిరిగి సేకరించి ఎస్ఐ రవీందర్ ఫిర్యాదు దారునకి అప్పగించారు. ఎవరైనా ఫోన్లు పోయిన యెడల సీఈఐర్ యాప్ ద్వారా వారే స్వయంగా నమోదు చేసుకోవాలని లేదా పిఎస్‌కు వచ్చి తెలియపరచని యెడల మేము నమోదు చేసి వారి వారి ఫోన్లను అప్పగిస్తామని తెలియపరిచారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త



మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాదంలో దుంపోజుల నరేష్ మృతిచెందారు. గురువారం మృతుడి పార్థీవ దేహానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి రూపాయలు పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో స్థానిక సర్పంచ్ ఇట్టబోయిన స్వామి, కాళ్ల భద్రయ్య, దానం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట పోస్టాఫిసుల ఖాతాల కంప్యూటీకరణ

చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త
చెన్నారావుపేట మండలంలో గల చెన్నారావుపేట ఉప తపాల కార్యాలయంలోని పోస్టాఫిసు ఖాతాలన్నింటిని కంప్యూటరీకరణ చేసి, ఆయా ఖతాల యొక్క బ్యాలెన్స్‌లను ఆన్లైన్‌లో అప్డేట్ చేస్తున్నారని నర్సంపేట పోలీస్ ఇన్స్పెక్టర్ యస్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట ఉప తపాల కార్యాలయంలోని పోస్టాఫీసు ఖాతాదారులందరు తప్పకుండా. తమ వద్ద ఉన్న అన్ని రకాల పోస్టాఫీసు పాసుపుస్తకాలను చెన్నారావుపేట ఉప తపాల కార్యాలయంలో పోస్ట్ మాస్టర్‌కి అందజేసి తమ ఖాతాల యొక్క బ్యాలెన్స్‌లను తనిఖీ చేసుకొని వాటిని ఆన్లైన్‌లో అప్డేట్ చేయడానికి ఖాతాదారులు సమకరించాలని ఈ అవకాశాన్ని ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ అచ్చ రమేష్, మెయిల్ ఓవర్ సీర్ అశోక్, వీరభద్రయ్య, పోస్టల్ సిబ్బంది, వద్దకొండ రాజ్‌కుమార్, సునీల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌కు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు




చిల్పూర్, మే4 ప్రభాతవార్త :
చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల రహదారి రాజవరం గ్రామం వద్ద ఖాళీ లోడుతో వెళ్తుతున్న ట్రాక్టర్‌ను ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం జరిగింది. ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాలమేరకు చిల్పూర్ నుంచి చిన్నపెండ్యాల వైపు టీఎస్03 ఈవి9760 గ్లామర్ బైక్‌పై వెళ్తుతున్న రాపోలు రాంబాబు, హనుమంతులు చిల్పూర్ వైపు ఖాళీ లోడుతో వస్తున్న ట్రాక్టర్ కస్తూర్బా స్కూల్ వద్ద ఢీకొనగా బైక్‌పై ఉన్న రాంబాబు, హనుమంతులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 ద్వారా క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.

## మహిళా జిమ్ సెంటర్ నిర్మాణాన్ని పరిశీలించిన వీసీ



ఎడ్యుకేషన్ కేయూ, మే4 ప్రభాతవార్త :
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ సహకారంతో విశ్వవిద్యాలయ మహిళా వసతి గృహ ప్రాంగణంలో నిర్మితమవుతున్న మహిళా జిమ్‌సెంటర్ నిర్మాణాన్ని వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ గురువారం పరిశీలించారు. ఈ జిమ్‌లో 13రకాల వ్యాయామ పరికరాలు ఉన్నట్లు, విద్యార్థినులు వారికి అనువైన సమయంలో వ్యాయామం చేసుకోవడానికి, చుట్టు ప్రహరీ ఉండి సురక్షితంగా ఉన్న ఓపెన్‌గ్రౌండ్‌లో నిర్మాణం పూనుకున్నట్లు వీసీ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో వీసీ వెంట గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, హాస్టల్ సంచాలకులు డాక్టర్ బి.మంజుల, ఆచార్య జి.షమిత, డా.సుచరితపాల్, మంజుల పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

దుగ్గొండి,మే 4, ప్రభాతవార్త



దుగ్గొండి మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన దుంపోజుల నరేష్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాలో గాయపడగా యంజీఎంలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు దుగ్గొండి ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. ఈ నెల 30న తన స్వగ్రామమైన మల్లెపల్లి నుండి తిమ్మంపేట వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాలీ వాహనం ఢీకొన్న సంఘటనలో నరేష్ తీవ్రంగా గాయపడ్డాడు. మూడు రోజులుగా ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు దుగ్గొండి ఎస్ఐ తెలిపారు. మృతుని బందువులు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెళ్లి ఇష్టం లేదని యువకుడు ఆత్మహత్య

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త



తనకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని మనస్థాపం చెందిన యువకుడు తమ ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో జరిగింది. దుగ్గొండి ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపురం గ్రామానికి చెందిన గోనె లెనిన్‌కు ఈ నెల 8వ తేదిన వివాహ నిశ్చితార్థం జరగాల్సి ఉండగా తనకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని కలత చెందిన లెనిన్ ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నవీన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## ఏఐఆర్ఆర్ఎఫ్ ఘన్‌పూర్ బ్రాంచ్ కమిటీ రద్దు

స్టేషన్‌ఘన్‌పూర్, మే4 ప్రభాతవార్త :
ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ స్టేషన్‌ఘన్‌పూర్ బ్రాంచ్ కమిటీని రద్దు చేసినట్లు ఏఐఆర్ఆర్ఎఫ్ కాజీపేట డివిజన్ సెక్రటరీ కె.సంగమయ్య, కోశాధికారి డి.రాజేశ్వర్ తెలిపారు. గురువారం డివిజన్‌కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఏఐఆర్ఆర్ఎఫ్ డివిజనల్ సెంట్రల్ మెంబర్‌షిప్‌ను ఘన్‌పూరన బ్రాంచ్ చేయడం లేదన్నారు. ఏఐఆర్ఆర్ఎఫ్ డివిజన్ జోన్‌తో సంబంధం లేకుండా ఘన్‌పూర్ బ్రాంచ్ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, బ్రాంచ్ కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించకపోవడంతో రద్దు చేయడం జరిగిందన్నారు. బ్రాంచ్ కమిటీ సజావుగా నడిచేందుకు కొత్త కమిటీని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఈనెల 20న ఘన్‌పూర్ బ్రాంచ్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. కావున కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ నాయకులు టి.భీమయ్య, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ సత్యనారాయణ స్వామి

ములుగు, మే 4, ప్రభాతవార్త :
జీ.ఓ నెం. 58, 59 ల ద్వారా అభ్యంతర లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు 31 మే, 2023 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని ములుగు మండల తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు 2014 జూన్ 2 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 2 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29ని జారీ చేసి, నతనంగా భూ క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించి మరో రెండు నెలలు గడువు పెంచిందని అన్నారు. మీ సేవా ద్వారా 2023 మే 3 లోపు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.




# వినూత్న రీతిలో పంచాయతీ కార్యదర్శుల నిరసన

**-కాటారంలో ఐదు మండలాల క్యాదర్శుల నిరసన ర్యాలీ**

**-కార్యదర్శుల వంటవార్పు, అంబేద్కర్ విగ్రహనికి వినతి**

*కాటారం, మే 4, ప్రభాతవార్త*

జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ కోసం చేస్తున్న సమ్మె ఏడవ రోజు కార్యచరణలో భాగంగా గురువారం కాటారం మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మల్హార్‌రావు, మహదేవపూర్, మహముత్తారం, పలిమెల మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులు కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి కాటారం ప్రధాన కూడలి వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రాన్ని అందించారు. మానవహరంగా ఏర్పడి అక్కడి నుండి ధీక్ష శిభిరం వద్దకు చేరుకొని వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరిస్తూ జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గడిచిన 4సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణించాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న పొరుగు సేవల పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి చేస్తూ వారు పని చేసిన కాలాన్ని ప్రొబేషనరీ కాలంలో భాగంగా గుర్తించి వారిని కూడా క్రమబద్దీకరించాలి. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రేంత్‌ని నిర్ధారించి ప్రకటించాలన్నారు. అర్హులైన సీనీయర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 317జీఓ వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర బదిలీలు, భార్యభర్తల బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈనిరసన గళంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి రాము, ఐదు మండలాల అధ్యక్షులు నాగరాజు, వినయ్ కృష్ణ, వేణు, నరేష్, సృజన్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేశారు.

## మోరంచవాగులో వ్యక్తి గల్లంతు..

**-గాలిస్తున్న పోలీసులు**

*చిట్యాల, మే 4, ప్రభాతవార్త*



మండలంలోని నైన్‌పాక గ్రామ శివారు మోరంచ వాగులో గోదావరిఖనికి చెందిన కేతిరి వెంకటేష్ అనే వ్యక్తి వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు వాగులో పడి గల్లంతయినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈనెల 1న వెంకటేష్ తన అత్తగారి స్వగ్రామమైన గుడాడుపల్లికి బయలుదేరినట్లు తెలిపారు. మోరంచవాగు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి వాగులో కొట్టుకుపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా వెంకటేష్ ఆచూకీ లభించలేదని పోలీసులు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు

*రాయపర్తి, మే 4, ప్రభాతవార్త*



మండలంలోని కొత్తూరు, బందనపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ భూక్య దీప్లనాయక్ కూతురు వినిత వినోద్‌కుమార్, కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గూడూరు వెంకటేశ్వర్లు కుమారుడు అభినయ్- ప్రసన్న బిఆర్ఎస్ నాయకుడు సందీప్‌కుమార్ శ్రావణిల వివాహ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, ఉపాధ్యక్షుడు ఎండి నయిం, సర్పంచ్‌లు గారె నర్సయ్య, కందికట్ల స్వామి, సంకినేని ఎళ్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవంలో అజ్మీరా శ్యామ్ నాయక్

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

ఖానాపూర్ నియోజక వర్గ ఉట్నూర్ మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో లింగాపూర్ ఎంపీటీసీ రాథోడ్ శోభాబాయి బలిరాం దంపతుల కుమారుడు రాథోడ్ పృధ్వీరాజ్-హరికా దంపతుల కుమారుడి నామకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నిబాబు పేరు విహాన్స్‌గా నామకరణ చేయడం జరిగింది. ఈవేడుకల్లో టీజీఓస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఏఐబీఎస్ఎష్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్, జాదవ్ ప్రకాష్, ఈఈ పంచాయతీ రాజ్, భీంపూర్ మాజీ సర్పంచ్ రాథోడ్ రాజు, ఏఐబీఎస్ఎస్ కుమురంభీం జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ అజీమ్, రాథోడ్ గణేష్, రాథోడ్ దినేష్ జాదవ్ హాజరై బాబును ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

*చిట్యాల, మే 4, ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుతపి రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈమేరకు మండలంలోని గిద్దెముత్తారం,అందకుతండా గ్రామాలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోలవీణ పోశాలు, పులి ససునీత-అంజిరెడ్డి, భాస్కర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సిఈఓ మొగిలి, ఎంపిటీసీలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సంక్షేమ ఫలం అందించడమే బిఆర్ఎస్ లక్ష్యం

*రాయపర్తి, మే 4, ప్రభాతవార్త*



ఇంటింటికి సంక్షేమ ఫలం అందించడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన మచ్చ ఉపేంద్రకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరు అయిన 100116 ఒక లక్ష నూట పదహారు రూపాయలు కల చెక్కును ఎంపిపి జినుగు అనిమిరెడ్డితో కలిసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానయక్, మండల రైతుబందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు ఎండి. నయీమ్, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రామ్‌చందర్, భద్రునాయక్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.

## మొక్కల పేర్లు తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి

**-జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ**

*మహముత్తారం, మే 4, ప్రభాతవార్త*

మండలంలోని పెగడపల్లి గ్రామంలో నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నర్సరీ చక్కగా మెయింటెన్ చేశారని కితాబిచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా నర్సరీలో మొక్కల పేర్లు తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొన్ని ఖాళీగా ఉన్న బ్యాగులలో స్థానిక విత్తనాలు నాటాలని సూచించారు. వారితో పాటు యంపిడిఓ పెద్ది ఆంజనేయుఉల, ఈసీ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రమీల తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకపోడ్ నాయకులు

*మహముత్తారం, మే 4, ప్రభాతవార్త*



మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో గురువారం గౌరవేణి యశోధ-చొక్కరావ్ దంపతుల కుమార్తె యమున కర్ణవేదన కార్యక్రమానికి ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచందర్, మండల అధ్యక్షుడు రాంనేని వెంకటరాజంలు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారి యమునను ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఆదివాసీ నాయకపోడ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల హక్కులను గౌరవించాలి

**-వృద్ధుల చట్టాల సదస్సులో ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి**

*మల్హార్‌రావు, మే 4, ప్రభాతవార్త*



వయోవృద్ధులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తాడిచర్ల ఎంపిటీసీ-1 రావుల కల్పన-మొగిలి అన్నారు. గురువారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు ఎంపిటీసీ కల్పన అధ్యక్షతన వయోవృద్ధుల హక్కులు, ఆహర, ఆరోగ్య, వ్యక్తిగత విషయాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. 60సంవత్సరాల పైబడిన వృద్ధులు జీవనోపాధి కోసం ఆహరం, ఆరోగ్యం, వ్యక్తిగత అవసరాలు, వారికున్న ఆస్తిపాస్తులను వారి పిల్లలనుండి తల్లిదండ్రులను పోషించని యెడల తిరిగి పిల్లల నుండి తండ్రులకు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఆస్తి పాస్తులు లేని వారికి వయో వృద్ధుల ఆశ్రమంలో పెట్టి పోషించగలమని అన్నారు. వయోవృద్ధులకు సంబంధించి ఉన్న చట్టాల గుర్చి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ ఆర్.రాధిక, ఎంపిడిఓ నరసింహమూర్తి, తాసీల్దార్ శ్రీనివాస్, సకి కో-ఆర్డినేటర్ సరిత, ఎంపిఓ విక్రమ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, సెర్ప్, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణిని సద్వినియోగం చేసుకోవాలి

*జైనూర్,ప్రభాతవార్త :*

ఉచిత అంబలి పంపిణిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హాజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాలా అన్నారు. గురువారం జైనూర్ మండల కేంద్రంలో ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంతో నిర్వహించిన ఉచిత అంబలి పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

# రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**- పంట నష్టంపై అధికారులతో ఎమ్మెల్యే చల్లా సమీక్షా**



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో హనుమకొండలోని వారి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతుల జాబితా పంటల వివరాలు పూర్తి స్థాయిలో అంచనా వేసి నివేదిక అందజేయాలని అధికారులకు సూచించారు. రైతులకు అన్ని విధాల న్యాయం జరిగేలా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రైతులు అధైర్యపడకుండా ఉండాలని నష్టపోయిన పంటల వివరాలు పర్యవేక్షణకు వచ్చిన అధికారులకు సహకరించాలని కోరారు. పారదర్శకంగా రైతులకు నివేదిక తయారు చేయాలన్నారు. గ్రామాలలో అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. గతంలో ఇచ్చినట్లుగానే ప్రస్తుతం పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు, ఏవోలు పాల్గొన్నారు.

# బిజెపి కుటుంబ పార్టీ కాదు

**- పార్టీ కార్యాలయం కేంద్రంగా ప్రజలకు నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలి**

**- జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

ప్రజలకు సహకార కేంద్రాలుగా బిజెపి కార్యాలయాలు పనిచేయాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆకాంక్షించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఆరవ డివిజన్ అధ్యక్షులు చింతల రఘుపతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ డివిజన్ కార్యాలయంనీ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. బిజెపి కుటుంబ పార్టీ కాదు. కార్యకర్తల పార్టీ అని, ఆనాడు 2 ఎంపి స్థానాల భారతీయ జనాతా పార్టీ ప్రతి కార్యకర్త కృషితో ప్రపంచలోనే అతిపెద్ద పార్టీగా అంతరించిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం కేంద్రంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని రావు పద్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పాశికంటి రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, డివిజన్ నాయకులు,పాల్గొన్నారు.

## 6న ఆర్ట్స్ కళాశాల విజ్ఞానోత్సవ-2023 కార్యక్రమం


ఎడ్యుకేషన్ కేయూ, మే4 ప్రభాతవార్త :



Invitation
UNIVERSITY ARTS & SCIENCE COLLEGE
VIGNANOTSAV-2023
Venue: College Auditorium

చారిత్రాత్మకమైన 96నంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన హన్మకొండ సుబదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 6వ తేదీన(శనివారం) నాడు కళ్యాశాల విజ్ఞానోత్సవ -2023 కార్యక్రమం నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, అదేవిధంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తాపట్నానాయక్, పి.ప్రావీణ్య, కేయూ రిజిస్ట్రార్ ఆచార్యా టి.శ్రీనివాసరావు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, గాయకుడు డాక్టర్ జయరాజ్, బలగం సినిమా నటుడు అరసం మధుసూదన్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షత వహిస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా.హనుమంతు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## నెల్లుట్ల గ్రామసర్పంచ్ స్వరూపను సన్మానించిన కలెక్టర్



లింగాలఘణపురం, మే4 ప్రభాతవార్త :

గురువారం జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ప్రథమ స్థానంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ శాలువా కప్పి సన్మానం చేసి అభినందించారు.

## ప్రీ పీహెచ్‌డీ పరీక్షల ఫీజు నోటీఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, మే4 ప్రభాతవార్త :

ఈనెలలో నిర్వహించు వివిధ విభాగా ప్రి పీహెచ్‌డీ పరీక్షల ఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి ఆచార్య ఎస్.జ్యోతి గురువారం విడుదల చేశారు. ఫీజు రూ.930 ఉన్నట్లు, అపరాధ రుసుము లేకుండా ఈనెల 12వ తేదీ వరకు ఉన్నట్లు తెలిపారు. అపరాధ రుసుముతో రూ.250 అదనంగా ఈనెల 16వరకు చెల్లించవచ్చునని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని ఆయన పేర్కొన్నారు.




## ఈనెల 6వరకు టీఎస్ఐసెట్ ప్రవేశపరీక్షకు దరఖాస్తు

ఎడ్యుకేషన్ కేయూ, మే4 ప్రభాతవార్త :

2023 విద్యాసంవత్సరానికి ఎంబీఏ/ఎంసీఏ ప్రవేశాలు పొందుటకు గాను నిర్వహించు టీఎస్ఐసెట్-2023 ప్రవేశ పరీక్ష దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా నమోదు గడువు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 6(శనివారం )ముగుస్తుందని టీఎస్ఐసెట్ కన్వీనర్, విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలస్య రుసుము రూ.250తో ఈనెల 12వ తేదీ వరకు ఉన్నట్లు, అలాగే రూ.500 ఆలస్య రుసుముతో ఈనెల 18వ తేదీ వరకు ఉన్నట్లు మే నెల 12 నుంచి 15వ తేదీ వరకు అభ్యర్థులు ఎమైనా సవరణలు ఉంటే చూసుకోవచ్చునని పేర్కొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి




ఎడ్యుకేషన్ కేయూ, మే4 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గురువారం కేయూ పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్డిప్రసాద్, సలహాదారులు డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ చీకటి శ్రీనివాస్, లక్ష్మీప్రసన్న, డా.కల్పన, మంజుల, డా.వినూత్న, చంద్రశేఖర్, కిషన్, సంగీత్‌కుమార్, బ్రహ్మయ్య, రాజన్‌బాబు పాల్గొన్నారు.

## జాతీయ యూత్‌పార్లమెంట్‌కు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

ఎడ్యుకేషన్ కేయూ, మే4 ప్రభాతవార్త :



యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో యువతలోని వివిధ నైపుణ్యాలను వెలికితీసే నిమిత్తం జిల్లా, రాష్ట్రస్థాయిలో యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహించనైనదని, వాటిలో ఆర్ట్స్ కళాశాల నుంచి జీడీ.అభిషేక్ బీఎస్సీ సెకండీయర్ విద్యార్థి ఎంపికై తరువాత జాతీయస్థాయిలో ఈనెల 9న న్యూఢీల్లీలో జరిగే యూత్‌పార్లమెంట్ క్యాంపులో తెలంగాన నుంచి రిప్రజెంట్ చేయబోతున్నందుకు కళాశాల ప్రిన్సిపాలన ప్రొఫెసర్ బన్న ఐలయ్య అభినందించారు. కార్యక్రమంలో పాలొనగన్నవారు కళాశాల వయసు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌జి.హనుమంతు, ప్రోగ్రాం ఆపీసర్లు డా.ఎస్.శ్రీదేవి, డా.మాదాసి కనకయ్య పాల్గొన్నారు.

# మహిళా సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలి

**చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త**

మహిళా సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని రాష్ట్ర మహిళ సమైక్య కార్యవర్గ సభ్యురాలు తోట చంద్రకళ అన్నారు. గురువారం అమీనాబాద్ శివారు పనికర గుట్ట దగ్గర గుడిసె వాసుల కాలనీలో కనుకుల దేవపాల అధ్యక్షతన జరిగిన భారత జాతీయ మహిళా సమైక్య సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళ సమైక్య కార్యవర్గ సభ్యురాలు తోట చంద్రకళ పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు పనిచేస్తున్నప్పటికి వివక్షతకు గురవుతున్నారని పెట్టుబడిదారి వర్గాల ప్రభావంతో మహిళలకు మార్కెట్ వస్తువులుగా చేస్తున్నారని ఈ రాష్ట్రంలో దేశంలో మద్యం ఏరులై పారుతుందని మద్యం మత్తులో పసిపిల్లలపై మహిళలపై హింసలు అత్యాచారాలు బాగా పెరిగిపోయాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆరోపించారు. భారత జాతీయ మహిళా సమాఖ్య సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా ఇక్కడికి విచ్చేసిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలను కేవలం ఓటు బ్యాంకులాగానే రాజకీయ పార్టీలు చూస్తున్నాయని చట్ట సభలలో మహిళా బిల్లుకై సంవత్సరాల తరబడి ఉద్యమాలు చేస్తున్నప్పటికి ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.



చట్ట సభలో మహిళా బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. మహిళా సమస్యల పరిష్కార సాధనలో మహిళలు ఐక్య ఉద్యమాలను నిర్వహించి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు కనుకుల సరిత, సింగం వెంకటలక్ష్మి, నీటి రజిత, ఏడ రాధిక, ముడుసు లక్ష్మి, కూస లలిత, మగపోతుల సావిత్రి, ముడుసు పద్మ, కనుకుల కళావతి, నిమ్మ లచ్చమ్మ, రఫియా, షహేనా, అనంతరగిరి రేణుక, బండారి రాజమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాకతీయనగర్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలి

**నర్సంపేట, మే 4, ప్రభాతవార్త**

కాకతీయ నగర్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని ఎబీఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్ యూఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని తొమ్మిదవ వార్డు కాకతీయ నగర్‌లోని ఉన్న ప్రభుత్వ పాఠశాలను మూతవేసిన అధికారులు అట్టి పాఠశాల స్థలాన్ని భవనం ఏ విధంగా



ఉందో కనీసం కన్నెత్తి చూడని అధికారులు అట్టి స్థలం కబ్జాకు గురవుతుందని విద్యా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు విద్యాశాఖ అధికారి వినతిపత్రం అందజేసి అట్టి ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని చెప్పినప్పటికి కూడా అధికారులు పాఠశాల స్థలం వూపు చూడకపోవడంతో ఆంతర్యం ఏమిటన్నారు. ఇట్టి విషయంలో తమరు తక్షణమే స్పందించి ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడి అట్టి స్థలంలో ప్రభుత్వ పాఠశాల ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగడి తైబజార్, గొర్రెల రాదారి టెండర్‌ను పారదర్శకంగా జరపాలి



**నర్సంపేట, మే 4, ప్రభాతవార్త**

అంగడి తైబజార్, గొర్రెల రహదారి టెండర్‌ను పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేస్తూ కమీషనర్‌కు మెమోరాండం బాజాపా ఆధ్వర్యంలో అందించారు. బుదవారం నర్సంపేట మున్సిపాలిటి ఆఫీసులో పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ ఆధ్వర్యంలో పురపాలక కమీషన్‌కి అంగడిలో నిర్వహిస్తున్న తైబజార్ గొర్రె మేకల రాదారి టెంబర్లు ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అదేవిధంగా 2021-22వ సంవత్సరానికి స్థానిక అంగడిలో నిర్వహించిన తైబజార్ గొర్రె మేకల రహదారి టెండర్ దక్కించుకున్న గుత్తదారుల నుండి బకాయిని మొత్తము వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఖజానాను కాపాడాలని రెవిన్యూ రికవరీ చట్టం కింద బకాయి వసూలు చేసి టెండర్ దారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్‌కుమార్, భవాని, శంకర్, రాజేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, మే 4, ప్రభాతవార్త**

మండలంలోని చక్రంతండాకు చెందిన అజ్మీర ప్రవీణ్- సంజనల వివాహ వమోత్సవానికి ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల మధు, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, పురుషోత్తం సురేష్, రాజాలు,బాలు, బేతి భరత్, అఖిల్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో కంటివెలుగు

**నర్సంపేట, మే 4, ప్రభాతవార్త**



పట్టణంలోని 11వ వార్డులో కంటివెలుగు కార్యక్రమం వాసవి కళ్యాణమండపంలో ముగిసింది. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో మొత్తం 603 మందికి కంటి పరీక్ష నిర్వహించి ఉచిత కల్లద్దాలను అందజేశారు. కౌన్సిలర్ గంప సునీత, రఘునాత్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి, కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన 11వ వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ తమ వంతు సేవ చేసిన మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ రజిని, ఆర్‌పి. అనురాధ, ఏఎన్ఎం ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంధాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, సంగెపు శ్రీధర్, అంచూరు రాజేందర్, పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో వాటర్‌ప్లాంట్ పున:ప్రారంభం

**చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను గ్రామ పంచాయతీ గురువారం పున:ప్రారంభించింది. గ్రామంలో ఉన్నటువంటి వాటర్‌ప్లాంట్ గత కొద్ది నెలలుగా మూతపడి నిరుపయోగంగా ఉండిపోయింది. దీంతో గ్రామస్తులు సాగునీటికి ఇబ్బందులు పడతుండగా ప్రైవేటు వ్యాపారులు దర్జాగా మినరల్ వాటర్‌ను అమ్ముకుంటున్నారు. గ్రామంలో గ్రామస్తులు కొద్ది రోజులుగా వాటర్‌ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతున్నారు. దీంతో వేసవి కాలంలో నీటి ఎద్దడిని తీర్చి గ్రామస్తులకు శుద్ధిచేసిన త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది నాయిని శేఖర్, బానుప్రసాద్ గ్రామస్తులు బోనగిరి కొమ్మాలు, ఈర్ల వీరన్న, ఎల్లమ్మ, సమ్మక్క పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**నెక్కొండ, మే 4, ప్రభాతవార్త**

అనారోగ్యంతో కన్నుమూసిన నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామం మాజీ ఎంపిటిసి గంటా దయాకర్‌రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. గురువారం వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు సింగారపు గీతభాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, గాదె భద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ గంట దామోదర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## రెడ్లవాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నెక్కొండ, మే 4, ప్రభాతవార్త**

మండలంలోని రెడ్లవాడ పిఎసిఎస్ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కొనుగోలు కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు వారి ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేషన, జడ్పిటిసి సరోజ మరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ జలగం సంపత్‌రావు, మారం రాము, వ్యవసాయ శాఖ జేడీ, ఏడీ, ఏవో, ఏఈవోలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుగా మాలోతు వెంకన్ననాయక్ నియామకం

**నెక్కొండ, మే 4, ప్రభాతవార్త**



లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్‌హెచ్‌పీఎస్ అనుబంధ విద్యార్థి సంఘం లంబాడి స్టూడెంట్ ఫెడరేషన్ (ఎల్ఎస్ఎఫ్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడుగా నెక్కొండ మండలం అజ్మీర మంగ్యా తండాకు చెందిన (ఎల్ఎల్‌బీ) చదువుతున్న మాలోతు వెంకన్ననాయక్‌ను జాతీయ అధ్యక్షులు దాస్‌రామ్‌నాయక్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు జాటోలు కిషన్ నాయక్ ఆదేశానుసారం నియమించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు జిల్లాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తద్వారా ఎల్‌హెచ్‌పీఎస్ ఉద్యమాన్ని పటిష్టపర్చాలన్నారు.

# రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపనకు సిద్ధమైన శక్తిపీఠం

### -పూర్తి అయిన అలంకరణ పనులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని సరర నాగారం పరిధిలోని రెవెన్యూ గ్రామంలో వేస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపనకు సిద్ధమైన శక్తిపీఠం పూర్తయింది. గురువారం రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన శక్తిపీఠం అన్ని హంగులను పూర్తి చేసుకుని దేవతామూర్తుల ప్రతిష్టాపనకు సిద్ధంగా తయారు చేశారు. 150 సంవత్సరాలైనా చెక్కు చెదరని విధంగా ఇంజనీరింగ్ ప్లాన్ ప్రకారం ఐరన్ సిమెంట్ వాడి దిమ్మెను పూర్తి చేవారు. 163వ రోజు జాతీయ రహదారి మరో పాతిక సంవత్సరాలు ఎత్తు పెరిగిన ఆ ఎత్తుకు తగ్గట్టుగా శక్తి పీఠాన్ని ఎత్తులో నిర్మాణం పూర్తి చేశారు. శక్తిపీఠం చుట్టూరా గ్రానైట్ రాయిని నైపుణ్యంతో ఫిక్స్ చేశారు. సందర్శకులు, భక్తులు ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ఒత్తిడిలోనూ రక్షణ ఉండే విధంగా స్టైన్ లెస్ స్టీల్ గ్రిల్స్‌తో బందోబస్తు ఏర్పాటు చేశారు. మెట్ల నుండి జారి పడకుండా ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామ నివాసి బొడ్రాయి కమిటీ సభ్యులు, శక్తిపీఠం నిర్మాణం, విగ్రహాల దాత, ఉపాధ్యాయుల పన్నాల శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మన ముందు తరాల వారికి కూడా గుర్తుండే విధంగా ఎక్కడ కాంప్రమైస్ కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనీచ్చి నిర్మించడం జరిగిందన్నారు. ముందుగా సుమారు లక్షన్నర వ్యయంలో పూర్తయింది అనుకున్నాం కానీ రెండు లక్షల పైచిలుకు ఖర్చు వచ్చిందని తెలిపారు. అయినా భవిష్యత్తు తరాలే లక్ష్యంగా నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకుండా నిర్మించడం జరిగిందన్నారు. బొడ్రాయి నిర్మాణంలో కూడా కీలకపాత్ర పోషిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి కృషిని రాంపూర్ గ్రామస్తులు ఎంతగానో ప్రశంసిస్తున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులందరూ శక్తి వంచన లేకుండా తమ స్థాయి మేరకు విరాళాలు ప్రకటించడమే కాకుండా నిరంతరం గత నెల రోజులుగా బొడ్రాయి ఏర్పాట్లు, అలంకరణ పనులు పూర్తయ్యాని అన్నారు. అనంతరం శుక్రవారం ఉదయం 10:30కు మంగళవాయిద్యాలతో గ్రామ పొలిమేరలో ద్వారములకు తోరణములు గట్టు గణపతి పూజ పుణ్య హవాచనం, కలశ పూజ, పంచపాలక అష్టదిక్పాలక, నవగ్రహాది పూజలను సాయంత్రం ఐదు గంటలకు రుద్ర హోమం, పంచ బ్రహ్మ రుషి హోమం, జలాధివాసం, ఆడ బిడ్డలు నీళ్ల బిందెలతో వచ్చి దేవత విగ్రహాలకు అభిషేకం కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ ఈదునూరి వెంకట పాపిరెడ్డి తెలిపారు.

# రామన్నగూడెంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభం

### -ఘనంగా విగ్రహాల ఆహ్వాన కార్యక్రమం

### -దేవతామూర్తులకు అపూర్వ స్వాగతం



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బొడ్రాయి వేడుకలు గురువారం దేవత మూర్తుల విగ్రహాలను తీసుకురావడంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. విగ్రహాలను పూల రథంలో తయారు చేసిన వాహనంలో ఉంచి దారి పొడవునా నీటిని చల్లుతూ పూలను చల్లుతూ కోలాట నృత్యాలు మంగళవాద్యాల మధ్య ఊరేగింపుగా ప్రతిష్టాపన స్థలానికి తరలించారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి నూతన పాత్రలతో నీటిని తీసుకువచ్చి శ్రీదేవి భూదేవి నాభిశిల బొడ్రాయికి అభిషేకం చేయడం గ్రామంలో నూతన వరవడిని సృష్టించింది. ఎంతో ప్రీతిపాత్రంగా కోలాటాలు నృత్యాలు మంగళవాయిద్యాల మధ్య నడుస్తున్న క్రతువు గ్రామస్తులు భక్తి పారవశ్యంలో మునిగి తెలిపోయారు. గురువారం నుండి ప్రవారంలో పేర్కొన్న విధంగా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బొడ్రాయి కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దైవ కార్యక్రమంగానే భావించి రామన్నగూడెం గ్రామస్తులందరూ పాల్గొని ఐకమత్యంగా విజయవంతంగా పూర్తి చేద్దామని అన్యధా భావించకూడదని మరో మారు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ భద్రత సూచనలను పాటించాలి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** వినియోగదారులు విద్యుత్ భద్రత సూచనలను పాటించాలని ములుగు జిల్లా విద్యుత్ శాఖ ఏడిఈ శైలేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా వినియోగదారులకు పలు భద్రతా సూచనలను చేశారు. విద్యుత్తు భద్రత వారోత్సవాల పురస్కరించుకొని వినియోగదారులు విద్యుత్ సమస్యల పట్ల అవద్రతాభావంతో ఉండకూడదని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే స్థానిక విద్యుత్ ఉద్యోగుల సలహాలు సూచనలు సహాయం తీసుకోవాలని అన్నారు. విద్యుత్తుకు సంబంధించి ఎలాంటి సందేహాలు అనుమానాలు ఉన్న ప్రమాదాలకు ఆస్కారం ఉన్న వెంటనే సిబ్బంది దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. సకాలంలో బిల్లులు చెల్లించి నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులు పొందాలని అందుకోసం సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈ తారాచంద్, సబ్ ఇంజనీర్ సుమంత్, లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య, పీ.మల్లారెడ్డి, జూనియర్ లైన్మెన్లు జయకుమార్‌స్వామి, సుధీర్‌రెడ్డి, జేఎల్‌ఎంలు, హనుమాన్ కార్మికులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

### జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్



**ములుగు, మే 4, ప్రభాతవార్త :** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేస్తుండగా ఆయన గురువారం శిబిరం వద్దకెళ్లి తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి అయినందున వారికి సర్వీసు రెగ్యులర్ చేయాలని ఆయన తెలిపారు. కార్యదర్శుల సమ్మెతో గ్రామ పంచాయతీ లలో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. గ్రామాలలో పోడు భూముల సమస్య సానిటేషన్ పరిశుభ్రత కరోనా టైంలో కూడా ప్రాణాలకు తెగించి పనిచేశారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే జేపీఎస్‌లకు సర్వీసు రెగ్యులర్ చేయాలని, లేనట్లయితే ఉద్యమాలు ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ములుగు వార్త

## పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్



**ఏటూర్‌నాగారం, మే 4, ప్రభాతవార్త:** స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శిబిరాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సందర్శించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబేషనల్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంచాయతీ కార్యదర్శులకు పూర్తి స్థాయి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుడ్ల శ్రీలత దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, ఎండి . గౌస్, సులేమాన్, వసంత శ్రీనివాస్, మనోజ్ కుమార్, అరుణ్ కుమార్, శేఖర్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ



**ఏటూర్‌నాగారం, మే 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు (లక్ష్మణ్‌బాబు) ఆధ్వర్యంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన సఫియా సుల్తానా కు రూ. 2 లక్షలు, ఆకులవారి ఘన్‌పూర్‌కు చెందిన ఎస్‌ఆర్.వి నర్సయ్యకు రూ 60 వేలు, గొల్లవాడకు చెందిన కె. రాజేశ్వరికి రూ. 20 వేల చెక్కులను బీఆర్ఎస్ నాయకులు గురువారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్‌రావు, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, అల్లి శ్రీనివాస్, ఎగ్గడి కోటయ్య, బాస పుల్లయ్య, పల్లా రఘు, ఎండి. ఖలీల్ ఖాన్, వార్డు మెంబర్ చిప్ప నాగరాజు, బక్కయ్య, యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**ములుగు, మే 4, ప్రభాతవార్త :** ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి టీపీసీసీ కార్యదర్శులు, సభ్యులు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సహకారం సంఘం చైర్మన్‌లు, జిల్లా సీనియర్ నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

# కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
కేటీఆర్ నేడు వరంగల్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హనుమకొండ కలెక్టర్లు, సీపీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో హనుమకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్. అనంతరం రేపు కేటీఆర్ చేతుల మీదుగా జరుగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రదేశాలను, బహిరంగ సభ స్థలమును మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ల ఆధ్వర్యంలో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు, సీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# ములుగులో మే 9న టిడిపి మినీ మహానాడు

**హాజరుకానున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్**
**టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలి**
**టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ ధరావత్ దేవా నాయక్**

ములుగు, మే 4, ప్రభాతవార్త :
టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 4న మినీ మహానాడు కార్యక్రమం జరుపుతున్నట్లు టిడిపి ములుగు నియోజకవర్గ ఇంచార్జీ ధరావత్ దేవా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త తో ప్రత్యేకంగా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా సాటిచెప్పి తెలుగు వారి ఆత్మగౌరవానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీ రామారావు అని ఆయన అన్నారు. నిరుపదల కూడు, గూడు, గుడ్డ అనే లక్ష్యంతో 1982 టిడిపిని స్థాపించి, తొమ్మిది నెలల



కాలంలో 1983 లో భారీ మెజార్టీతో గెలుపొందారని ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం రెండు రూపాయల కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి నిరుపేదల ఆకలి తీర్చారని, 50 రూపాయల పెన్షన్, ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు పెంకుటిల్లు ఇచ్చాడని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పథకాలు ప్రజల్లో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ మినీ మహానాడు కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే మినీ మహానాడు కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దేవా నాయక్ పిలుపునిచ్చారు.

# నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఈ నెల 8న హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ప్రియాంకా గాంధీ పాల్గొని నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలని హనుమకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లాలో అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించాలని హన్మకొండ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నేత ప్రియాంకగాంధీ ఈ నెల 8న హైదరాబాద్, సరూర్ నగర్‌లో పాల్గొనే నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఈ విధానం తెలంగాణ మొదలు, ఉద్యోగులు ఇవ్వకపోతే నిరుద్యోగులకు భృతి ఇస్తా మంటూ 2018 ఎన్నికలకు ముందు హామి ఇచ్చి అధికారంలోకి వచ్చారని.. వారు చెప్పిన ప్రకారం ఈ 51 నెలలకుగాను ఒక్కో నిరుద్యోగికి రూ.1.60 లక్షల నిరుద్యోగ భృతి ఈ ప్రభుత్వం బాకి ఉందని. రాష్ట్రంలోని 30లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగాలెందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. అందుకే ఈ నెల 8న జరిగే నిరుద్యోగ సైరన్ సభకు వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లాలో అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించాలని హన్మకొండ కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను వెంటనే సర్వే చేయించి రైతులకు ఎకరాకు రూ.20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని, మార్కెట్ కొనుగోలు కేంద్రాలను తరలించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్లా రాజయ్య, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్‌సి డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా ఐఎన్‌టియూసి ఛైర్మన్ కూర వెంకట్, జిల్లా ఏఐయూడబ్ల్యూఈసీ అధ్యక్షురాలు గుంటి స్వప్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌటం రవీందర్, మేకల ఉపేందర్, మహమ్మద్ అంకూష్, నాగపూరి లలిత, నల్ల సత్యనారాయణ, బండారి జనార్ధన్‌గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్‌యాదవ్, అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం



పాలకుర్తి, మే4 ప్రభాతవార్త :
పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నరసింహ జయంతి సందర్భంగా నరసింహస్వామికి ప్రత్యేక అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించారు. చండికా అమ్మవారి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, చైర్మన్ రామచంద్రయ్యశర్మ, అర్చకులు దేవగిరి రామన్న, లక్ష్మన్న, డీవీఆర్.శర్మ, అనిల్‌కుమారన, నాగరాజు, ఆలయ ధర్మకర్తలు, అధికారులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# కాల్‌డైవర్షన్ యాక్టివేట్‌తో జాగ్రత్త

**-జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్**

మహబూబాబాద్, మే4, ప్రభాతవార్త



సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్తతరహా మోసాలు చేస్తున్నారని బాధితులకు తెలియకుండా వారితోనే కాల్‌డైవర్షన్ యాక్టివేట్ చేయిస్తూ వారి వాట్సప్ తమ ఆదీనంలోకి తీసుకొని డబ్బులు పంపమని కోరుతూ సైబర్‌నేరాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల బాధితులకు సర్వీస్ సెంటర్ నుండి మాట్లాడుతున్నామంటూ పరిచయం చేసుకొని సైబరన నెరగాళ్లు మీ సర్వీస్‌లో ఇబ్బందిపై కాల్‌సెంటర్‌కు పిర్యాదు చేశారా అని అడుగుతూ బాధితులకు అలాంటి పిర్యాదు ఏమి చేయలేదని చెప్పిన వెంటనే సైబర్ నేరగాళ్లు తమ రికార్డుల్లో పిర్యాదు నమోదై ఉందని దానిని క్లోజ్‌చేయాలంటే వెంటనే 401 ద్వారా 59842 అనే నెంబర్‌ను జోడించి డయల్ చేయాలని సూచిస్తాడని తెలిపారు. తద్వారా మీ వాట్సప్ నుండి కాల్‌లిస్ట్ ద్వారా ఫొన్‌పే లేదా గుగుల్‌పే ద్వారా ఫెక్ నెంబర్‌కు డబ్బులు పంపాలని ఇలా కొత్తతరహా మోసాలతో సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుండి ఫొన్‌కాల్స్ వస్తే ఎవరిని నమ్మకూడదని అన్నారు.

# ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ డిమాండ్**

వేలేరు ప్రభాతవార్త మే 04:
రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య గురువారం డిమాండ్ చేసారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలలో పర్యటించి వారికి నష్టపరిహారం గురించి మాట్లాడిన సందర్భాలు లేవు. అపారమైన నష్టానికి రైతాంగం లబోదిబోమని మొత్తుకున్న ప్రజాప్రతినిధులు ఇంతవరకు నష్టపరిహారం గురించి అడపాదడపా కంటి తుడుపు చర్యగా జరుగుతున్నాయి. కానీ శాశ్వత హామీలు ఇవ్వడం లేదు కాబట్టి తడిసిన ధాన్యాన్ని అన్ని రకాల ధాన్యాలను రైతుల వద్దకు వెళ్ల కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రతి ఎకరానికి 20000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య, ఓపిడియార్ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు మార్క వెంకటయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు, గ్రామీణ పేదల సంఘం వేలేరు మండల బాధ్యులు ఇజగిరి తదితరులు పాల్గొన్నారు,



# గులాబీ బ్యానర్లు జెండాలతో నగరం అందాన్ని కోల్పోతుంది

**కార్పొరేషన్ అధికారులు పార దర్శకంగా విధులు నిర్వహించాలి**
**గులాబీ పార్టీ కోసం గులాంగిరి చేయాల్సిన అవసరం లేదు**
**వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**

వరంగల్ ప్రభాతవార్త మే 04:
అధికార బిఆరెస్ పార్టీ బ్యానర్లతో జెండాలతో నగరం సుదరీకరణ రూపు రేఖలు మారుతున్నాయని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తూర్పు బిజెపి శ్రేణులతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ బ్యానర్లకు కావలి కాస్తూ ప్రతిపక్షాల బ్యానర్లు అదే పనిగా తొలగించడం పక్షపాతం అన్నారు. బిఆరెస్ బ్యానర్లు జెండాలు కట్టి రెండు వారాలు దగ్గరకు వస్తున్నా ఇప్పటికి తొలగించడం లేదని అన్నారు. ఇకటి రెండు రోజుల్లో అన్ని పార్టీల బ్యానర్లు జెండాలు తొలగించి నట్లే అధికార పార్టీ జెండాలు తొలగించాలని అన్నారు. ఎక్కడ చూసిన బిఆరెస్ బ్యానర్లు జెండాలు ఉండడంతో వాహన ధారులు. వచ్చిపోయే క్రమంలో చూస్తూ ప్రమాదాలు జరుగుతున్నా యని అన్నారు. కారు పార్టీ కార్యకర్తల్లాగా మున్సిపల్ అధికారులు వ్యవహరించ కుండా పారాదర్శకంగా వ్యవహారించాలని లేకుంటే పార్టీ పక్షాన పెద్ద ఎత్తున కార్పొరేషన్ ముట్టడి చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, బైరి శ్యామ్ సుందర్, భాకం హరి శంకర్, వన్నాల వెంకటరమణ, ముంధ్రాతి వెంకటేశ్వర్లు, ఆడెపు వెంకటేష్, మదాసు రాజు, అపురూప రజినిష్ నేత, ఒంటెల ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

మామునూర్ ప్రభాతవార్త మే 04:
గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ తిమ్మాపూర్ గ్రామంలో జరిగిన శ్రీపంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్స వానికి. అర్.ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులు కోరిన విధంగా కరెంట్ బోర్, లైట్స్, మిని ట్యాంక్, రథం అను కోరిన విషయాన్ని గుర్తు చేస్తూ కమిటీ సభ్యులు తెలపిన వీలును బట్టి పనులు ప్రారంభించడం జరుగుతాయని తెలిపారు. అనంతరం వీలును బట్టి పనులు ప్రారంభించడం జరుగుతాయని తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రాదంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యేలకు, భూమి దాతలు పోశాల కుమారస్వామి, సదానంధం, ప్రభాకర్, బిక్షపతి, సుదాకర్ లకు, దారి దాతలు వల్లాల కుటుంబికులకు, కమిటీ సభ్యులు పోశాల సదానందం, ఇనుగాల జోగిరెడ్డి లకు గురు పూజారి కాయిత వెంకటేశ్వర్లు లకు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 43 అండ్ 44 డివిజన్ కార్పొరేటర్లు ఈదురు అరుణ విక్టర్, జలగం అనిత రంజిత్ సానిక డివిజన్ అధ్యక్షుడు స్పందన్ గౌడ్, నాయకులు షణ్ముఖ రెడ్డి, రాము, భరత్, క్రాంతి, అనిల్ కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## బొల్లికుంటలో వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మామునూర్ ప్రభాతవార్త మే 04:
గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో వినాయక మ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వార వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు ప్రారంభించారు.. ఈ సందర్భంగా గద్దె బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మరెడ్డి చొరవతో రైతుక వద్దనే ధాన్యం కొనుగోలుకు శ్రీకారం చుడుతూ రైతుల కళ్లల్లో సంతోషం చూడడం లనేది చల్లా దర్మరెడ్డి అశీస్సులతోనే ముందుకు వస్తున్నాయని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వం కేటాయించిన ధరలతో కొనుగోలు చేపట్టడం జరుగుతుందని వినాయక మ్యాక్స్ కొనుగోల వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైసన ఛైర్మన్ సోల్తీ భూమాత, రామస్వామి, ఎమ్ సి డైరెక్టర్ తుమ్మ రవీందర్ రెగ్గి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ తరగల ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, బెంబిరి బాబురావు, మాజి కార్పొరేటర్ వజ్రయ్య స్వర్ణలత, డైరక్టర్లు దొంతి వేమనరెడ్డి, బిక్షపతి, రామచంద్రారెడ్డి, శ్రీకాంత్, హరిబాబు, సమ్మిరెడ్డి, రాజు, కుమారస్వామి, నర్సిరెడ్డి, సత్యనారాయణ, ఎల్లాగౌడ్, నిరంజన్ రెడ్డి, సోల్తి నరేందర్ గౌడ్, సుజాత, మమత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం

రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి

మామునూర్ ప్రభాతవార్త మే 04:



భవన నిర్మాణ రంగాల్లో పని చేసే కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని బిఎన్అర్ కెఎస్ రాష్ట్ర కార్యదర్శి, హన్మకొండ ఇంచార్జి పంకెర్ల కుమారస్వామి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవితాలను కాలరాస్తూ యాజమాన్యానికి చట్టాలను మార్చి కార్మికులు నోట్లో మట్టి కొడుతున్నాయని అన్నారు. కామల్ల ఐలన్నా న్యాయకత్వంలో భవన నిర్మాణ రంగాల కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చెయాలని సంక్షేమ పథకాలు అందించాలని రాసార్టోకోలు, ధర్నాలు, అసెంబ్లీ, కార్మిక భవన ముట్టడి, నిరసనలు చేసిన పట్టించుపులేదని అన్నారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గత ఏడాది లక్షా బైకులు ఇస్తామని ఇంత వరకు ఇవ్వలేదని సంవత్సరం గడిచినా దాని ఊసే ఎత్తడం లేదని, మాటల గారడీతో బురిడి కొంట్టించి కార్మికులను మోసం చెస్తున్న మంత్రి మల్లారెడ్డిని తొలగించాలని డిమాండ్ చేశారు.

# మానవ సేవయే మాధవ సేవ

నగర మేయర్ గుండు సుధారాణి

ఈద్-మిలాప్ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, ఉపమేయర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
మానవ సేవయే మాధవ సేవ అని నగర మేయర్ గుండు సుధారాణి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం వరంగల్ నగర పరిధిలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో ఖిలా వరంగల్ మసీద్ కేర్ టేకర్ తన్వీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి, ఉపమేయర్ రిజ్వానా షమీం మసూద్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒకటేనని, మానవులకు సహాయం చేయడం ద్వారా వారిలో భగవంతున్ని దర్శించుకోవచ్చునని, జాతీయ సమైక్యతను చాటేలా అన్ని మతాల వారిని ఏకతాటిపైకి తీసుకొచ్చే కార్యక్రమాన్ని నిర్వహించిన తన్వీర్ బృందాన్ని మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వానా మసూద్ షమీం, అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్, వరంగల్ హజ్రత్ మాషుక్, రబ్బాని ఉర్సు దర్గా పీఠాధిపతులు, నవేద్‌బాబా, ఉబేద్‌బాబా పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు
# వాక్ ఫౌండేషన్ చేయూత

సామాజిక సేవలో తమవంతు సహాయం ఎప్పుడూ ఉంటుంది

ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా.వన్నాల వేంకటరమణ



వరంగల్ ప్రభాతవార్త మే 04:
ఇటీవల కురిసిన వడగళ్ల వాన తూఫాన్‌తో వరంగల్ తూర్పులోని సాకారాసికుంట లోతట్టు ప్రాంతంలో ఇండ్లల్లోకి వరద నీరు వచ్చి ఆశ్రయం కోల్పోయారు. గురువారం నిరుపేద కుటుంబాలకు సహాయంగా వాక్ సమాఖ్య పౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా.వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, కేజీ కంది పప్పు,నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం, 35వ డివిజన్, సాకరాసికుంట, మహారాజుల కాలనీలో రెండు రోజుల క్రితం భారీ వర్షాలవల్ల 25 కుటుంబాలు, ఇండ్లల్లోకి మురికి నీరు చేరి, ఇండ్లు నీట మునుగడం వల్ల ఇంట్లో ఉన్న బియ్యం, వంట సామగ్రి, మొత్తం నీట మునిగాయని అన్నారు. అధికార పార్టీల సభలు సమావేశాలకు సమయం సరిపోవడం లేదని ఇక సామాన్య ప్రజలు లోతట్టు ప్రాంత వాసులు ఎక్కడ కనిపిస్తారని అన్నారు. ఇంటి పన్ను నీటి పన్ను కట్టించుకునే ప్రభుత్వం అధికారులు కనీస సహాయక చర్యలు చేయక పోవడం అత్యంత బాధాకరం అన్నారు. పేద వారి కోసం స్థాపించిన వాక్ సమాఖ్యఫౌండేషన్ ద్వారా తూర్పు నియోజకవర్గ కేంద్రంలో ఎక్కడ పేద వారికి ఆపద వచ్చిన అన్ని వేళల సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాక్ ఫౌండేషన్ సభ్యులు వన్నాల వెంకన్న, రాష్ట్ర దళిత మోర్చ నాయకులు మదాసు రాజు, రాష్ట్ర ఐటీ సెల్ సభ్యులు అపురూప సాయి, జక్కన్న, మహిళ నాయకురాలు కటుకూరి సమ్మక్క, కలకోట్ల బుచ్చమ్మ, ఆట్లా స్వరూప, ప్రమీల తూర్పు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పలు వ్యాపార సముదాయాల్లో ఔషధ అధికారుల తనిఖీలు



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
జిల్లాలోని పలు జనరల్ వ్యాపార సముదాయాల్లో నిషేధిత రసాయనాలతో కూడిన మెహెంద్రీ కోన్‌లను విక్రయిస్తున్నారని రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించడంతో ఔషధ నియంత్రణ అధికారులు సంయుక్తంగా జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం వరంగల్ హన్మకొండ నగరంలోని పలు కంగన్ హాల్స్, ఫ్యాన్సీ, స్టోర్లలో రైడ్ చేసి కరాచి మెహంద్రి కోన్‌లలో నిషేధిత హానికరమైన రసాయనాలు ఉన్నాయని అలాగే కరాచీ మెహంది కోన్‌ల నమూనాను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా పిక్రామిక్ యాసిడ్ వంటి రసాయనాలు ఉన్నవన్నా కారణంగా నమూనాలను తీసి విశేషణ కోసం హైదరాబాద్‌లోని డ్రగ్స్ కంట్రోల్ ల్యాబోరేటరికి పంపడం జరిగింది. తదుపరి నివేదికలు ప్రజలకు వచ్చే వరకు వాటి విక్రయాలను నిలిపివేయాలని దుకాణ యాజమానులను అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో వరంగల్ హనుమకొండ ఔషధ నియంత్రణ అధికారులు డిఐ కిరణ్‌కుమార్, జన్ను డీఈ ఎం. అరవింద్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల నష్టాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలి



భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 04:
అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలే బాధ్యత వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. గురువారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులను పరామర్శించి అనంతరం వారు మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో వడగండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల ఇవ్వకుండా కొందరు అద్దుపడుతున్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ ప్రకటించి కేంద్ర ప్రభుత్వం నటిస్తుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మార్పు సంజీవరెడ్డి, మార్పు కృష్ణారెడ్డి పిట్టల రమేష్, రవి పులికిరణ్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## బోడ్రాయి ప్రతిష్ట వేడుకలకు హాజరైన ప్రవీణ్ రెడ్డి

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 04:
ఎల్కతుర్తి మండలం కోతుల నడుమలో జరుగుతున్న బోడ్రాయి ప్రతిష్ట వేడుకలకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డితో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల చైతన్య, నాయకులు బోయినపల్లి బాపురావు, పోచాల రవి, ఎర్రోళ్ల చిరంజీవి, శ్రావణ్ కుమార్, ఎర్రోళ్ల రవీందర్, కాశారాజు రమేష్, బోయినపల్లి బాపురావు, పోచాల రవి, ఎర్రోళ్ల చిరంజీవి, శ్రావణ్ కుమార్, అదితరులు పాల్గొని అమ్మవారులను దర్శనం చేసుకొని పూజలో పాలుగొన్నారు.



జనగామ వార్త

# నేటి కేటీఆర్ సభను జయప్రదం చేయండి

-కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, మే4 ప్రభాతవార్త :

ఆరునెలైనా టికెట్ తనదే.. గెలుపు తనదే అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడారు. నేడు(శుక్రవారం) కాజీపేటలోని సెయింట్ గాబ్రియల్ స్కూల్‌లో జరిగే మంత్రి కేటీఆర్ బహిరంగసభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ఢిల్లీలోసీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించినందుకుగాను శుభాకాంక్షలు తెలిపారు. ఆరునెలల్లో ఎన్నికలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలన్నారు. పార్టీలో 60లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారని, ఈనెలాఖరు వరకు ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలని, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని ప్రతీ క్లస్టర్‌లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్ సభకు పార్టీ శ్రేణులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గం నుంచి రెండువేల మందిని తరలించాలని సూచించారు. దళితబంధు, గృహలక్ష్మి పథకాలతో ఎన్నికల ప్రచారానికి వెళ్లుతామని తెలిపారు.

-సోషల్‌మీడియాలోని రూమర్స్ నమ్మవద్దు..: ఎమ్మెల్యేరాజయ్య



ఎమ్మెల్యే టికెట్ విషయంలో సోషల్‌మీడియాలో వస్తున్న రూమర్స్ నమ్మవద్దని, తాను కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి పదవిని త్యాగం చేసి కేసీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్‌పార్టీలో చేరడం జరిగిందన్నారు. తాను సీఎంకు విధేయుడుగా ఉంటానని, కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్నారు. పనులు చేసిన వారికి పార్టీలో ఎప్పుటికైనా గుర్తింపు వస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలే తన దేవుళ్లని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. సమావేశంలో మార్కెట్ ఛైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రం రాజు, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, జఫర్‌గడ్ ఎంపీపీ రడపకా సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి నాగరబోయి శ్రీరాములు, మండల అధ్యక్షులు భూక్యరమేష్‌నాయక్, వారాల రమేష్, జిల్లా నాయకులు కేశిరెడ్డి మనోజ్‌రెడినడ, పోలెపల్లి రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఆత్మరక్షణతోపాటు ఆత్మస్థైర్యం వస్తుంది

-ఏసీపీ శ్రీనివాసరావు



పాలకుర్తి, మే4 ప్రభాతవార్త :

కరాటే పోటీల ద్వారా విద్యార్థుల్లో ఆత్మరక్షణతోపాటు ఆత్మస్థైర్యం వస్తుందని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని వావిలాల మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో న్యూస్టార్ కుంగ్‌ఫూ కరాటే ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించే కరాటే శిక్షణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఈ చక్కటి కార్యక్రమాన్ని ఎంచుకున్న మహాత్మాహెల్పింగన హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్‌ను అభినందించారు. విద్యార్థులు ఈ కరాటే శిక్షణ అవకాశాన్ని వినియోగించుకోవాలని, దీని ద్వారా క్రమశిక్షణ, శారీరకంగా మానసికంగా ధృడంగా తయారవుతారని అన్నారు. బాలికలు ధైర్యంతో ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గంట పద్మ భాస్కర్, ఎస్ఐ శ్రీకాంత్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం



కొడకండ్ల, మే4 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ సెక్రటరీలు రెగ్యులరైజ్డ్ చేయాలని శాంతియుత నిరవధిక సమ్మె ఏడవరోజు భాగంగా గురువారం భారతీయ మద్దూర్ సంగ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగారం చంద్రయ్య సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరిని నోటిఫికేషన్‌లో చెప్పిన విధంగా గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణలోకి తీసుకోవాలని, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులందరిని కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్దీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కార్యదర్శులు గురువారం వంట వార్పుతో ప్రభుత్వానికి శాంతియుతంగా నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ అవేర్నెస్‌పై సెమినార్



జనగామ రూరల్, మే4 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేటలోని మహిళ గిరిజన కళాశాలలో గురువారం కెరీర్ అవేర్నెస్‌పై సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగాలు ఎలా పొందాలి అనే దానిపైన అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్, రీజినల్ కో-ఆర్డినేటర్ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ ఎరాములు, ఐటీడీఏ పీఈటీసీ సంతోష్‌కుమార్, గురు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, గురు ఇన్‌స్టిట్యూట్ ట్రైనర్స్ శరత్, కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రియ, కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల పూజలు

రఘునాథపల్లి, మే4 ప్రభాతవార్త :

గ్రామదేవతలైన శ్రీవిజయదుర్గామాత, ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ పండుగలను పురస్కరించుకుని గురువారం మూడవ రోజు సందర్భంగా ప్రారంభమైన పూజ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండలకేంద్రంలోని దుర్గామాత ఆలయం వద్ద వేదపండితులైన గ్రామ పురోహితులు చొల్లేటి వెంకటరమణశర్మ, చొల్లేటి సంతోష్‌శర్మ, ఆచార్యత్వంలో కూచి వెంకటసాయి ప్రసాద్‌శర్మ, అనంతసాగర్ సరస్వతి దేవి దేవాలయ ప్రధాని పూజారి విద్యాధర శర్మ, చంద్రశేఖర శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య ఉదయం పూజ ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో మంటపారాధన, చండీపారాయణం, చండీహోమం, రుద్రహోమం, వాస్తు పర్యాగ్ని కరణం, మహానైవేద్యం, మంగళహారతి, ధాన్యాధివాసం,ఫల దివాసం, పుష్పదివాసం, శయ్యదివాసం, ఆవాహిత దేవత ప్రదోషకాల పూజ రాజోపచారాలు, మహానైవేద్యం, మంగళహారతి, మంత్రపుష్పలం లాంటి పూజలు, కార్యక్రమాలు నిర్వహించగా పూజలో స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్-లావణ్య దంపతులు పాల్గొన్నారు. గ్రామదేవతలకు జరిగే ఈ పూజా కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో దుర్గామాత ఆలయం వద్దకు చేరుకుని నవధాన్యాలు, ధాన్యం, పుష్పం తీసుకొచ్చి అమ్మవార్లకు సమర్పించారు.



కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జనగామ జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లం మణికంఠ, పోరెడ్డిరాఘవరెడ్డి, శ్రీహరి, చీమలపాటి శ్రీనివాస్, మర్కాల వెంకటరెడ్డి, శత్రాశిరాములు, కల్పగూరి ప్రభాకరన, వెంకటయ్య, మాజీ సర్పంచ్ చీమలపాఇ మల్లయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరెల్లి ఉపేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం తిరస్కరిస్తే కఠినచర్యలు తప్పవు

జఫర్‌గడ్, మే4 ప్రభాతవార్త :



మండలంలోని కూనూరు గ్రామంలో రైతులు పండించిన ధాన్యంను రైస్‌మిల్లర్ రైతుల ధాన్యం తీసుకోనని చెప్పడంతో రైతు ఛైర్మన్‌ను గురువారం ఫిర్యాదు చేశారు. సివిల్‌సప్లయ్ అధికారులు ఆ గ్రామంలో పండిన ధాన్యంను తీసుకోవాలని మిల్లర్‌కు చెప్పినా పట్టించుకోకపోవడంతో విసుగు చెంది మిల్లర్‌పై సివిల్‌సప్లయ్ కార్పోరేషన్ ఛైర్మన్ రవీందర్ సింగ్‌కు రైతు ఫిర్యాదుచేశారు. రైతు ఫిర్యాదుపై స్పందించిన ఛైర్మన్ రవీందర్‌సింగ్ మండలంలోని కూనూరు గ్రామానికి చేరుకుని అక్కడ జరుగుతున్న పరిస్థితులను దగ్గర ఉండి తెలుసుకుని మిల్లు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్‌లో రైతుల ధాన్యంను తిరస్కరిస్తే కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. అనంతరం కూనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి అక్కడి ఏర్పాట్లను పరిశీలించి కొనుగోలు సెంటర్ల వద్ద రైతులకోసం ఏర్పాటు చేసిన తాగునీరు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చివరిగింజ కొనుగోలు అయ్యేవరకు కూడా లారీట్రాన్స్‌పోర్ట్‌ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులతో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు ఏవిధంగా ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. కాగా, రైతు చేసిన ఒక్క ఫోన్‌కాల్‌తో సివిల్ సప్లయ్ కార్పోరేషన్ ఛైర్మన్ స్పందించి గ్రామానికి వచ్చి సమస్యపరిష్కరించినందుకు కూనూరు రైతులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీఎస్‌వో రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డిఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, డీటీలు దేవి, శ్రీనివాస్, సంబంధిత కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## డబ్బులు దొబ్బిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, మే4 ప్రభాతవార్త :



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు నిరసన నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా దీక్షలను గురువారం ఎంఎస్‌పీ జిల్లానాయకులు సందెన రవీందర్ మాదిగ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధులో జరిగిన అవినీతి మీద సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలని, అవినీతి చేసిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. స్వయంగా సీఎం దళితబంధులో అవినీతి జరిగిందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర హైకోర్టు సుమోటోగా కేసును విచారణ జరిపి రెండుమూడు లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. దళితబంధుకు అర్హులైన వారికి పథకం వర్తించేలా న్యాయం చేయాలని కోరారు. ఈ దీక్షలు ఈనెల 9వరకు నియోజకవర్గ కేంద్రాల్లో కొనసాగుతాయని, 10న వేలాదిమందితో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల ఇన్‌చార్జి బొడ్డు శాంతిసాగర్, ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ ఏలియా, గోవిందు ఇసాక్, జిల్లా నాయకులు నలిమేల నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్రం నవీన్, బాణాల రమేష్, కొత్త కళ్యాణ్, రాఖీ పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బీఎస్పీ మద్దతు

**రఘునాథపల్లి, మే4 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మెకు ఉపక్రమించిన జూనియర్పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గ బీఎస్పీనాయకులు తమ పూర్తి మద్దతును తెలిపారు. గురువారం బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియామకాల భరోసా భద్రత ఉంటదనుకుంటే తెలంగాణ వచ్చి తొమ్మిదేళ్లు అయినా నియామకాల కోసం కొట్లాడడమే సరిపోతుందని వాపోయారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి గడుస్తున్న ఈ ఐదుసంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ను కూడా సర్వీస్లో భాగంగా కలుపాలని డిమాండ్ చేశారు. అనంతరం మే 7వ తేదీన తెలంగాణ భరోసా సభ ఉన్నందున ఈ సభకు మాయావతి, రాష్ట్ర బహుజన ఉద్యమ రథసారధి ఆర్ఎస్.ప్రవీణ్కుమార్ విచ్చేస్తున్నారని, మీరు కూడా సభకు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మోకిసపల్లి చక్రపాణి, సీనియర్నాయకులు నల్ల రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జీడీ యాకోబు, బీవీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ నీరటి దీపక్రాజ్, మాదారపు విజయ్, రాజశేఖర్ పాల్గొన్నారు.



## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఏర్పాటు



**రఘునాథపల్లి, మే4 ప్రభాతవార్త :**
వేసవి సెలవులు అనగానే విద్యార్థులు అమ్మమ్మ, నానమ్మ సొంత ఊళ్లోకి వెళ్లడం ఆనవాయితీ. కానీ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం గమనార్హం. అందులో భాగంగా ఈసంవత్సరం కూడా జనగామ జిల్లా వ్యాప్తంగా జిల్లా క్రీడలు, యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో 12వేసవి శిక్షణ శిబిరాల ఏర్పాటులో భాగంగా రఘునాథపల్లి మండలకేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ ప్రైవేటు పాఠశాలలో ఈనెల 1వ తేదీనుంచి 31వ తేదీ వరకు నెలరోజుల వ్యవధిలో వాలీబాల్ క్రీడపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తిగల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రఘునాథపల్లి మండల వేసవి శిక్షణ శిబిరం శిక్షకుడు శాగ తిరుమలేశ్ తెలిపారు. రఘునాథపల్లి మండలంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడంలో కృషిచేసిన జిల్లా క్రీడల అధికారి గోపాలరావుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ శిబిరంలో పాల్గొనాలనుకునే క్రీడాకారులు 8008088196 ఫోన్ నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## కోలుకున్న జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాకరవి



**స్టేషన్ఘన్పూర్, మే4 ప్రభాతవార్త :**
మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన జనగామ జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ఇటీవల అనారోగ్య కారణాలతో నిమన్స ఆస్పత్రిలో చికిత్స పొంది క్షేమంగా స్వగ్రామానికి తిరిగి వచానచరు. ఈసందర్భంగా గురువారం రవి దంపతులు గ్రామంలోని ఎల్లమ్మ గుడిలో, కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ చల్ల సుధీర్రెడ్డి మారపాక రవి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ గోవిందు ఆనందం, తాటికొండ ఉపసర్పంచ్ మారపాక రాములు, కమిటీ చైరన్ మారపాక యుగంధర్, మండల నాయకులు మారపాక సంపత్, మారపాక శ్రీను, ఎన్టీఆర్, మారపాక శ్రీధర్, బాణాల సమ్మయ్య, బాణాల అగాధం, మారపాక బాబు, సిరిగిరి అనిల్, మారపాక దేవదాసు, బట్టు ఏలియా పాల్గొన్నారు.

## దళితబంధులో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టాలి



**పాలకుర్తి, మే4 ప్రభాతవార్త :**
దళితబంధు పథకంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అవినీతిని వ్యతిరేకిస్తూ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన దీక్షలను ప్రారంభించారు. దళితబంధు పథకంలో రెండులక్షల నుంచి మూడులక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల అవినీతి చిట్టా బయటపెట్టాల, అవినీతికి ప్రాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎడవెల్లి సోమశేఖర్, చెరిపెల్లి యాదగిరి స్వామి, దయాకర్, సురేష్, అజయ్, యాకయ్య, మారయ్య పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకుని నిరసన



**పాలకుర్తి, మే4 ప్రభాతవార్త :**
తమ ఉద్యోగాలను క్రమబద్దీకరించడం కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం ఏడవ రోజుకు చేరుకుంది. గురువారం చేపట్టిన సమ్మె కార్యక్రమంలో మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరూ కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. తమయొక్క న్యాయమైన డిమాండ్లను నోటిఫికేషన్లో పేర్కొన్న విధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరించి ప్రొబేషన్ కాలాన్నీ సర్వీస్ కాలంగా పరిగణించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, సంఘం నాయకులు మోహన్, ప్రియాంక, రమ్య, విద్యాసాగర్, వెంకటేశ్, శిరీష, శ్రీకాంత్, మహేందర్, సంతోష్; సతీష్, కిషోర్, సారయ్య, రాజు, అనూష, పరశురాములు, గణేష్, సాంబరాజు, లింగయ్య, కవిత, సంగీత, రమేష్, యూసఫ్పాషా, విజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్చేయాలి



**పాలకుర్తి, మే4 ప్రభాతవార్త :**
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్చేయాలని కాంగ్రెస్పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మూల స్తంభాలైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గ్రామీణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఏడురోజులుగా నిరహారదీక్షలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం పట్టించుకోకపోడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, చక్రాల రఘు, శ్రీనివాస్, ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్, బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఐలేష్ యాదవ్, బైరుభార్గవ్, ఎల్లయ్య, రవి, హతీరామ్ పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ సేవలను వినియోగించుకోవాలి

### -సిహెచ్వో కిషన్రావు



**స్టేషన్ఘన్పూర్, మే4 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందిస్తున్న ఆరోగ్య మహిళ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తాటికొండ పీహెచ్సీ సిహెచ్వో కిషన్రావు కోరారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీహెచ్ఎస్సీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, ఆరోగ్యమహిళ, గర్భిణీలకు పంపిణీ చేయబోతున్న న్యూట్రిషన్ కిట్స్, కేసీఆర్ కిట్స్ అందిస్తున్న తీరును బట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఆడబిడ్డలపట్ల ఎంతో నిబద్ధత ఉందని అర్థమవుతుందన్నారు. మండలంలోని మహిళలందరు డివిజన్కేంద్రంలోని కమ్యునిటి హెల్త్సెంటర్లో ప్రతీ మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా ఆడపిల్లలకు ప్రతీ గురువారం ఆరోగ్యకేంద్రంలో యువ క్లినిక్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త
అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి జిల్లాలో పంటలు నష్టపోయిన ప్రాంతాలను సీపీఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల వలన మిర్చి, వరి, మొక్కజొన్న తదితర పంటలకు నష్టం జరిగిందని, వ్యవసాయ అధికారులు పంట నష్టంపై పరిశీలన చేసి ఎకరాకు రూ. 30 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని కోరారు. గతంలో పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ. 10 వేల చొప్పున నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు అందజేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, నాయకులు సోత్కు ప్రవీణ్, కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, మామిడాల సమ్మిరెడ్డి, నిమ్మల సారయ్య, గుంటి చంద్రమౌళి, అన్నారపు రాజేందర్, నబీ, శ్రీకాంత్, జోసెఫ్ పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ స్ఫూర్తితో భూమిని సాధించుకోవాలి



భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త
పట్టణంలోని సర్వే నెంబర్ 280లో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదని, పోరాటం చేస్తే భూమి దక్కుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎర్ర చెరువు గుడిసె సెంటర్‌లో 100 రోజులు పోరాటం చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎర్ర చెరువులో వేసుకున్న గుడిసె సెంటర్‌కు స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ కాలనీగా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కాలనీలో అర్హత కలిగిన వారికి రెండు రోజులలో లిస్ట్ ఫైనల్ చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయటం జరుగుతుందన్నారు. అతి చిన్న వయస్సులో బ్రిటిష్ పార్లమెంట్‌పై బాంబు దాడి చేసిన పోరాట యోధుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఈ భూమిని సాధించుకోవాలని అన్నారు. ప్రభుత్వం 58, 59 జీవో మళ్లీ నెల రోజుల పాటు పెంచినందున అర్హులైన వారు తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2023లో మళ్లీ అధికారంలోకి రావాలంటే పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంకు జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అధ్యక్షత వహించగా నాయకులు సోత్కు ప్రవీణ్, కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, శ్రీకాంత్, జోసెఫ్ పాల్గొన్నారు.

# సివిల్ జీఎంను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

కొత్తగూడెం, మే 4 – ప్రభాతవార్త:
సింగరేణి ప్రధాన కార్యాలయంలో జీఎం సివిల్‌గా సూర్యనారాయణ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. కొత్తగూడెం ఏరియా, భూపాలపల్లి ఏరియా, రామగుండం ఏరియాల్లో పనిచేసి ఉద్యోగోన్నతి పొందారని అన్నారు. కార్మికుల క్వార్టర్లలో సౌకర్యవంతంగా , మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, రాజేంద్రప్రసాద్, క్రిష్టఫర్, రమణమూర్తి, నాగయ్య, రాము, శ్రీనివాస్, హనుమంతరావులు పాల్గొన్నారు.



## ఎస్‌బీఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ సెంటర్ ధరఖాస్తులు ఆహ్వానం

ఇల్లెందు రూరల్, మే 4 – ప్రభాతవార్త:
ఇల్లెందు మండలంలోని చల్ల సముద్రం గ్రామ పంచాయతీలోని ముకుందాపురం ఎస్‌బీఐలో కస్టమర్ సర్వీస్ పాయింట్ ఏర్పాటుకు నిరుద్యోగులు ధరఖాస్తులు చేసుకోవాలని సీఎస్‌పీ జిల్లా మేనేజర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత ధరఖాస్తు కోసం 7217790927 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఘన స్వాగతం



చుంచుపల్లి, మే 4 – ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ భద్రాచలం టూరిజం గెస్ట్ హౌస్‌లో వెంటకేశ్వర కాలనీ సర్పంచ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగ పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రతన్ నాయక్, ధనాబాద్ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్, దిశా కమిటీ డైరెక్టర్ లకావత్ వెంకటేశ్వర్లు, బానోత్ శ్రీనివాస్, సంపత్, మాలోత్ శ్రీను పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## హనుమాన్ మాలాదారులకు బిక్ష



భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త
భూపాలపల్లి పట్టణంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయం, గొల్లబుద్దారం గ్రామంలో హనుమాన్ మాలాదారులకు భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావు గురువారం బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆశీస్సులతో అందరికి శుభం కలగాలని కోరారు. హనుమాన్ స్వాములతో కలిసి బిక్ష చేయటం పుణ్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి మధు, ఇస్లావత్ దేవన్, సుంకరి రామచంద్రయ్య, బట్టు కర్ణాకర్, అంబాల శ్రీనివాస్, బుర్ర కొంరయ్య, పిప్పాల రాజేందర్, తోట రంజిత్, నగునూరి రజనీకాంత్, గురిజాల రవి, చరణ్, నాను, కిషోర్‌రెడ్డి, వెంకన్న, సహదేవ్, జీవన్, సదానందం, రాజు, జైపాల్, విజేందర్, చందు పాల్గొన్నారు.

## పాలంపేటకు ప్రత్యేక మాస్టర్ ప్లాన్

**పరిశీలించిన డిటిసిపి ఏడి, జేడీలు**



వెంకటాపూర్, మే 4, ప్రభాతవార్త :
ములుగు జిల్లా పాలంపేట గ్రామంలో ఉన్న యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని డిస్ట్రిక్ట్ టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ లు గురువారం పరిశీలించారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చిన నేపథ్యంలో పాలంపేట గ్రామానికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు హైదరాబాద్ నుండి డైరెక్టర్ డిటిసిపి హైదరాబాద్ కె. విద్యాధర్, జెడి రమేష్ బాబుల నేతృత్వంలో రామప్ప దేవాలయం, పాలంపేట గ్రామం, రామప్ప సరస్సుతో పాటు దేవాయలం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ కు సంబంధించి పలు అంశాల వివరాలను సేకరించారు. వారి వెంట ములుగు డిటిసిపి జిల్లా అధికారి కె. రాజు, ఎల్.టి.పి జి. శ్రీనివాస్ మరియు సర్వేయర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం



కురవి, మే4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ అధ్యక్షురాలు గుగులోతు పద్మావతిరవినాయక్ అధ్యక్షతన జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెకులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బంగారు తెలంగాణను నిజం చేసి చూపించిన మహనీయుడు సిఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరు అభివృద్ధి పథంలో పయనిస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపి వారి సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, జెడ్పిటిసి కమలరామనాథం, ఎంపిపి బాలు, మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, వీరన్న, ముండ్ల రమేష్, ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, రవినాయక్, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సయ్యాయాదవ్, భరద్వాజ్‌రెడ్డి, రాజునాయక్, రామునాయక్, నర్సింహరావు, చిన్నం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

------

## విద్యుత్ వినియోగదారుల సదస్సును విజయవంతం చేయాలి

మరిపెడ, మే4, ప్రభాతవార్త

మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్‌హాలులో నేడు నిర్వహించే విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని మరిపెడ ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా వినియోగదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఈ నరేష్, తొర్రూరు డిఈ మధుసూదన్ తదితరులు హాజరవనున్నట్లు పెర్కొన్నారు.

## వీవోఏల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి సరికాదు



ఇల్లెందు, ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వీవోఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఇల్లెందులో గత 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వీవోఏల శిబిరాన్ని సందర్శించి సమ్మె చేస్తున్న వారందరికీ సీఐటీయూ రాష్ట్ర కమిటీ తరుపున అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని, లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులను ఉద్యమంలో దింపుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, కూకట్ల శంకర్, సుల్తానా, నవ్య, ప్రమీల, పాపారావు, మోతీలాల్, వసంతరావు, లత, రజిత, వసంత, సునీత, సురేష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గౌతమబుద్ధని జయంతి ఉత్సవం

మహబూబాబాద్, నెహ్రూసెంటర్, మే4, ప్రభాతవార్త

నేడు గౌతమబుద్ధుని 2567వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తెలంగాన రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు, దళితరత్న కామ సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. బుద్ధుని జయంతిని ప్రపంచ దేవాలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాయని అలాగే మన దేశంలో కూడా జరుపుకోవాలని అన్నారు. అందులో భాగంగా పట్టణంలోని రామమందిరం ఎదురుగా వెలుగు కార్యాలయంలో ఉదయం 10గంటలకు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ వేడుకకు పార్టీలకతీతంగా వివిధ సంఘాల నాయకులు, మేధావులు, ఉద్యమకారులు, కులసంఘాల నాయకులు ఇతర సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. ఆయన వెంట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్, తప్పెట్ల వీరన్న, ఐతం వెంకటేశ్వర్లు, రావిచెట్టు వెంకన్న, మందుల కృష్ణమూర్తి, బానోతు హుస్సేన్‌నాయక్, కనకం బాబు, సురుగు రంగయ్య, కందిక సుమన్, మునిగంటి వెంకన్న తదితరులు ఉన్నారు.

## న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి



మరిపెడ, మే4, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ సెక్రటరీల జిల్లా అధ్యక్షుడు జక్కుల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ కార్యాలయ ఆవరణలో జెపిఎస్ మండల అధ్యక్షుడు దొంతు లెనిన్ ఆధ్వర్యంలో ఏడవ రోజు నిరవదిక సమ్మెలో భాగంగా వినూత్నంగా జెపిఎస్ ఆకారంలో కూర్చొని రంగవల్లుల రూపంలో నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నోటిఫికెషన్‌లో పెర్కొన్న ప్రకారం జిపిఎస్‌లను మూడుసంవత్సరాలు ప్రొబిషనరీ పిరియడ్ అయిపోయిన వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. జివో నెంబర్ 26ని తీసుకొచ్చి ఒక సంవత్సరం గడువు పొడగించినప్పటికీ ఉద్యోగభద్రత కల్పించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి జెపిఎస్‌లను రెగ్యులర్ చేయాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్‌లు రామోజి, సుమలత, దశరథ్, అశోక్, సోమేశ్వరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎస్‌లను రెగ్యులర్ చేయాలి



కురవి, మే4, ప్రభాతవార్త

గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోసించే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడురోజులుగా సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు గురువారం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను ఒకేసారి రెగ్యులర్ చేయాలని, నాలుగు సంవత్సరాల ప్రొబిషన్ పిరియడ్‌ను సర్వీసులో కలుపాలని, వారి న్యాయమైన డిమాండ్‌ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పొగుల శ్రీనివాస్‌గౌడ్, మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్నలు సంఘీబావం తెలుపగా కార్యదర్శులు రాము, రంజిత్, రాజు, యుగందర్, మౌనిక, రమ, కరిష్మా, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిఆర్ఎస్ నాయకులు తన్నుకుండ్రు

### పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు

బయ్యారం మే 3 ప్రభాతవార్త:

మండలంలోని బిఆర్ఎస్‌లో మూడు వర్గాలుగా విడిపోయి ఉన్నారు. ఎమ్మెల్యే హరిప్రియ వర్గంగా, మంత్రి వర్గంగా ,యంపి వర్గంగా ఉండి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.అయితే మండలంలో మంత్రి యంపి మద్దతు దారులు ఒకవర్గంగా ఎమ్మెల్యేమద్దతుదారలు మరోవర్గంగా విడిపోయి ఉండటమేగాక మంత్రి యంపిలు వచ్చిన సందర్భంలో ఎమ్మెల్యేఅనుచరులు దూరంగా ఉంటారు.అట్లనే ఎమ్మెల్యేవచ్చిన సమయంలో మంత్రి యంపి మద్దతుదారులు కన్పించరు .అందరు బిఆర్ఎస్‌లోనే ఉన్నా, అదిపత్యపోరు స్పష్టంగానే గీతగీసినట్లుగా ఉంది.అనేక కార్యక్రమాలు కూడా విడివిడిగానే చేపట్టిన సంఘటనలు అనేకం.విబేదాలుతీవ్రస్థాయిలో ఉన్నప్పటికి అవ్వి తన్నుకునే దాకపోలేదు. కాని గురువారం ఎమ్మెల్యే అనుచరుడు దాసరి రాముకు, యంపి మంత్రి అనుచరుడు భూక్యప్రవీన్‌మద్య ఘర్షణ జరిగింది.ఒకరిపై ఒకరు దాడి చేసుకుని తన్నుకున్నారు.ఇద్దరు ^ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసుకున్నారు.తనను కులంతో దూషించాడని భూక్యప్రవీన్ పిర్యాదు చెయ్యగా తనపైదాడిచేసి కొట్టాడని రాము పిర్యాదు చేశాడు .ఇద్దరు పిర్యాదు చేశారని కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని ఎస్ఐ రమాదేవి తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకుంటే విదుల్లో చేరుతాం



మహబూబాబాద్ రూరల్, మే4, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం 2019లో గ్రామపంచాయతీ కార్యదర్శులుగా నియమకం చేపట్టిన సమయంలో ఇచ్చిన మాటను నిలుపుకుంటే తాము వెంటనే విదుల్లో చేరి పనిచేస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పెర్కొన్నారు. గురువారం మండలప్రజాపరిషత్ కార్యాలయ సమీపంలో చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరుకున్న సందర్భంగా దీక్షచేపట్టిన ప్రాంతంలో కార్యదర్శులు చేపట్టే వివిధ రకాల పనులకు సంబందించిన పేర్లతో కూడిన ముగ్గును వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మూడు సంవత్సరాల కాలపరిమితి పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగులుగా చేస్తామని ఇచ్చిన హామిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుందర్‌నాయక్, శ్రీనివాస్, కృష్ణవేణి, రజిత, స్పందన, మహేశ్వరి, పార్వతి, నిరోష, ఉమారాణి, జగన్, హరిష్, సురేష్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, నరేష్, కుమార్ ఉన్నారు.

## పోలీస్ డ్రైవర్‌కు కంటివెలుగు పరీక్షలు

మహబూబాబాద్, మే4, ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్‌లుగా విదులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్‌గా విదులు నిర్వహించే క్రమంలో కంటిచూపు స్పష్టంగా కనబడడం ఎంతో అవసరం అన్నారు. వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్‌తోపాటు వాహనంలో ఉన్న సిబ్బంది, అధికారుల ప్రాణాలు డ్రైవర్‌ల చేతిలో ఉంటాయని అంతేగాకుండా వాహనాలు రాష్ డ్రైవింగ్ చేయకూడదని, అవసరానికి మించి పోలీస్ సైరన్ వాడకూడదన్నారు. విదులతోపాటు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కంటిచూపు సమస్య ఉన్న వారు కళ్లద్దాలు తప్పనిసరిగా వాడాలన్నారు. ఏమైనా సమస్యలుంటే వెంటనే అధికారులకు తెలుపాలన్నారు. మొత్తం 65మంది డ్రైవర్‌లకు కంటిపరీక్షలు నిర్వహించినట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ పూర్ణచందర్, సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియాలో ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియా ఉద్యోగులకు ఇల్లెందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్ క్రీడలకు సంబంధించి 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం వేసవికాల క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. ఈనెల 7 నుంచి 25 రోజుల పాటు ఉదయం ఆరు గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం ఐదున్నర గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తి గల 18 సంవత్సరాల లోపు గల ఉద్యోగుల పిల్లలు ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలోని కమ్యూనికేషన్ సెల్‌లో , సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు రూరల్, మే4, ప్రభాతవార్త



వెసవికాలం దృష్ట్య ప్రజలందరు అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్‌రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని రామకృష్ణధియెటర్, వెంకటేశ్వరధియెటర్, భారత్ గ్యాస్‌గోదాంను తనిఖీ చేశారు. పలు హాస్పటల్స్‌ను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 500గజాల పైబడి నిర్మాణాలకు ఫైర్‌సెప్టి, నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. వెసవిలో ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫైర్‌సెప్టి యాక్ట్ ప్రకారం నివాస, నివాసేతర 15మీటర్లు దాటిన అన్ని రకాల భవనాలు ఫైర్‌సెప్టి నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారులు నాగేశ్వర్‌రావు, భద్రయ్య, సురేష్‌బాబు, హెల్త్‌అసిస్టెంట్ రాజు, శ్రవణ్, రాజశేఖర్, మహేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రత సూచనలు పాటించి విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

రాయపర్తి, మే 4, ప్రభాతవార్త



విద్యుత్ వినియోగదారుల ఐఎస్ఐ ఉపకరణాలు వినియోగించి భద్రత సూచనలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చుని వర్ధన్నపేట ఏడిఈ ప్రశాంత్ అన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులను అవగాహన కల్పించారు. అనంతరం భద్రత వారోత్సవాలు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెంట్లను మోటర్ పైపులు పుట్ వాలును ఏమరపాటుతో తాకవద్దని అన్నారు. మోటర్ పంపుసెట్లు వద్ద ఏమైనా సమస్యలు తలెత్తితే సొంత మరమ్మత్తులు చేయొద్దని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యుత్ చాలా విలువైనదని దానిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వినియోగదారులు భద్రతా సూచనలు పాటించి ప్రమాదాల నుండి రక్షించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, ఏఈ తరుణ్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, వెంకటయ్య, లైన్మెన్‌లు, వెంకన్న, బీమా, రమేష్, సారయ్య, రవి, మహేష్, అనిల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మినరసింహ జన్మదిన వేడుకలు

ముథోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గురువారం రోజు శ్రీ లక్ష్మి నర్సింహస్వామి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధ శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి మందిరంలో గ్రామస్థులు పల్లకి సేవ, మహిళా భక్తులందరూ లక్ష్మిదేవి సహస్ర కుంకుమార్చన, శ్రీ లక్ష్మి నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు సాయి వైభవ్ శర్మ, సాయి భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లావణ్య రవీంధర్‌రెడ్డి, సర్పంచ్ స్వర్ణలత, దత్తాద్రి, గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే సభ తెలంగాణ భరోసా సభ

- జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ఎదుట గురువారం ఈనెల 7న బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోదరి మాయావతి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని సరూర్నగర్ స్టేడియంలో జరగనున్న తెలంగాణ భరోసా సభ పోస్టర్‌లను బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చే సభ తెలంగాణ భరోసా సభ అని తెలిపారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజలందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాన్య సురేష్, జైనథ్ మండల అధ్యక్షులు రావుల పోచన్న, బీఎస్పీ నాయకులు కొడిచెర్ల ప్రశాంత్, శివ, మల్లేపల్లి ఆడెల్లు, స్వామియాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే పిలుపునిచ్చారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామంలో శుక్రవారం 5వ తేదీన ఉదయం 10గంటలకు పూలే దంపతుల విగ్రహాల ప్రతిష్టాపనకు, భూమి పూజతో పాటు 11గంటలకు బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు మాలీ సంఘం రాష్ట్ర, జిల్లా, యువజన, మండల కమిటీ సభ్యులతో పాటు కుల బాంధవులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, భరంపూర్ మహాజన్ వినోద్ గురునులే, విలాస్ గురునులే పాల్గొన్నారు.




## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్, మే4, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని 18సంవత్సరాలు నిండిన వారందరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ సిహెచ్ వనాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమర్‌సింగ్‌తండాలో కంటివెలుగు శిభిరాన్ని సర్పంచ్ సురేష్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగు జీవితాలకు వెలుగునిస్తుందన్నారు. మన దేహంలో కళ్లు ప్రధానమైనవి వాటిని సున్నితంగా చూసుకోవాలన్నారు. తండాలో మొదటిరోజు 43మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లాద్దాలు వారం రోజుల్లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో విజయ్‌కుమార్, కృష్ణ, డాక్టర్ సాయికుమార్, మహేష్, మణికంఠ, అనిత, స్వరూప, భారతీబాయి, కమల తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను పారద్రోలాలి

దంతాలపల్లి, మే4, ప్రభాతవార్త



గ్రామీణ ప్రజలు చైతన్యవంతులై మూఢనమ్మకాలను పారద్రోలాలని సిఐ సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఆగపేట, నిజానపురం గ్రామాలలో రాత్రి పోలీస్ కళాజాతను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎక్కువగా మంత్రాలు, తంత్రాలు అంటూ కొంతమంది ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఎటువంటి మూడనమ్మకాలను నమ్మవద్దన్నారు. అలాగే గ్రామాల్లో గుడుంబా తయారిని నిర్వహించోద్దని ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా యువత చెడుమార్గాలవైపు వెళ్లకూడదని సూచించారు. కంప్యూటర్ యుగంలో కూడా మూఢనమ్మకాలు నమ్మవద్దని, తొటి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కళాజాతలో కళాకారులు తమ పాటలతో గ్రామస్థులను చైతన్యపరిచారు. ఈ కళాజాతలో ఎస్సై జగదీశ్వర్, సర్పంచ్ నరేష్, ఇమ్మడి సంధ్యా వెంకటేశ్వర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఐకేపీ వీఓఏల న్యాయబద్ధమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఖానాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెందూర్ ప్రభాకర్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి వెలుగు కార్యాలయం ఎదుట గత 18 రోజులుగా సమ్మె చేస్తున్న వీఓఏలకు మద్దతుగా నిలిచి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా వీఓఏల జీతాలు పెంచకపోవడం దురదృష్ణకారమన్నారు. తొమ్మిది రకాల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సోమరే నాగోరావ్, దిలీప్, పిరోజ్, సీతారాం, రాహుల్ పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## నేడు కళ్యాణోత్సవం



గూడూరు, మే 4, ప్రభాతవార్త

గూడూరులోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్స వాలకు గురువారం రాత్రి అంకురార్పణ చేసారు. తొలుత ఈనెల 1 నుండి అధ్యయనోత్స వాలు ప్రారంభించగా మూడు రోజుల పాటు ఈ వేడుకను నిర్వహించి గురువారం మధ్యా హ్నం వరకు నృసింహా స్తోత్రపారాయణంతో ముగింపు పలికారు. అదేరోజు సాయంత్రం విష్వక్సే నారాధనతో బ్రహ్మోత్స వాలను ప్రారంభించారు. స్వస్తి పుణ్యాహవచనం నిర్వహించి పుట్టబంగారం తెచ్చే వేడుకను మంగళకరంగా నిర్వహించారు. యాగశాలలో హోమారంభం చేసి ధ్వజారోహణం జరిపారు. ఈ సందర్భంగా చేపట్టిన గరుడ ముద్దను విసిరే వేడుకలో మహిళా భక్తులు పాల్గొని సందడి చేసారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, అర్చకులు వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో యజ్ఞాచార్యులు అనంత శేషరాజన్, డింగరి అఖిల్, వంశీకృష్ణమా చార్యులు వేదోక్తంగా బ్రహ్మోత్సవ ఆరంభ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఆలయ ప్రాంగణంలో గురువారం మధ్యాహ్నం ఆలయ కమిటి అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, అనిత దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**నేడు కళ్యాణోత్సవం...**

లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 5న స్వామివారి తిరుకళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. ఆరోజు ఉదయం యాగశాలలో సుదర్శనేష్టి యాగం నిర్వహించి సాయంత్రం సాంప్రదాయ రీతిలో దేవతా మూర్తుల ఊరేగింపు, ఎదర్కోళ్ల కార్యక్రమం నిర్వహించి రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంలో స్వామి వారిక కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసారు. కళ్యాణోత్సవ వేడుకకు భక్తులు పెద్దెత్తున తరలి వచ్చి స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి ప్రతినిధులు కోరారు.

**బంగారు ఆభరణాల అందజేత...**

బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణోత్సవం కొరకు గూడూరుకు చెందిన పింగిలి పెద్ద వెంకటరెడ్డి, రేణుక దంపతులు బంగారు పుస్తెలతాడు, పుస్తెలు, మట్టెలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో గురువారం వాటిని ఆలయ కమిటి అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌కు అందజేసారు. కాగా బంగారు ఆభరణాల విలువ రూ.1.17 లక్షలు ఉంటుందని, వీటితో పాటు కళ్యాణోత్సవం, వట్టు వస్త్రాల కొరకు రూ.10016లు కూడా వారు స్వామి వారికి సమర్పించినట్లు రమేష్‌నాయక్ తెలిపారు.

# జెపిఎస్‌లకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం



గూడూరు, మే 4, ప్రభాతవార్త

తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతి కార్యద ర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. మండలానికి చెందిన జెపిఎస్‌లు తమ సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రతిరోజు బైఠాయిస్తూ తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. కాగా గురువారం నాటి సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, కత్తి స్వామిలతో పాటు ఆ పార్టీ నాయకులు పులువురు సందర్శించి తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెపిఎస్‌ల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని, సర్వీసులను రెగ్యులర్ చేస్తూ ప్రొహిబిషన్ కాలాన్ని కూడా సర్వీస్‌లో కలపాలని డిమాండ్ చేసారు. జెపిఎస్‌ల డిమాండ్లు పరి ష్కారమయ్యే వరకు కాంగ్రెస్‌పార్టీ వారికి మద్దతుగా నిలిచి వారి పక్షాన పోరాడుతుందన్నారు. ఈ సందర్భంగా జెపిఎస్‌ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్‌లు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు కావడానికి, పల్లె ప్రగతి వెల్లివిర యడానికి ప్రభుత్వ మార్గదర్శ కాలను పాటిస్తూ కృషి చేస్తున్న పంచాయతి కార్యదర్శుల సమస్య లపై ప్రభుత్వం స్పందించాలని, జెపిఎస్‌ల నియామకాల సందర్భ ంగా సిఎం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు అన్నారు. తమ డిమాండ్లను సాధించేంత వరకు పోరాటం ఆగదన్నారు. మండలంలోని గుండెంగ సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూనెం యాకయ్యలు కూడా సమ్మె శిబిరాన్ని సందర్శించి జెపిఎస్‌లకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

# ఆదివాసీ రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన గిరిజనులు



ఏటూర్‌నాగారం, మే 4, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో ఈనెల 5,6 వ తేదీలలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహా సభలు నిర్వహిస్తున్న సందర్భంగా గురువారం ములుగు జిల్లా వ్యాప్తంగా గిరిజనులు తరలివెళ్లారు. జల్ జంగిల్, జమీన్ అమర్ హై నినాదంతో పోరాడిన ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీం గిరిజన గ్రామాల అభివృద్ధి, హక్కుల కోసం పోరాడిన ఆదివాసీ పోరాట యోధుడు అల్లూరు సీతారామరాజు, రాంజీ గోండ్, సమ్మక్క, సారక్క, సోయం గంగులు, కుంజా బుజ్జి, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య తదితర పోరాట యోధుల స్ఫూర్తితో గిరిజన జాతి అభివృద్ధి, హక్కుల కోసం ఆదివాసి గిరిజన సంఘం పోరాడుతూ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి తోలెం కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు తరుణ్, సాగర్, ఎట్టి రాంమ్మూర్తి, దేవయ్య, పగడయ్య, చలపతి, 100 మంది కళాకారుల బృందం భద్రాచలం తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## చోరీ భాధిత కుటుంబాలకు పిఎసిఎస్ చైర్మన్ పరామర్శ



గూడూరు, మే 4, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో చోరీ భాధిత కుటుంబాలను పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి గురువారం పరామర్శించారు. గ్రామంలోని ఐదుగురి ఇళ్లల్లో ఈనెల 3న పట్టపగలే తాళాలు పగుల గొట్టి చొరబడిన దొంగలు నాలుగు తులాల బంగారం, రూ.60వేల నగదు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. నర్సంపేటలో జరిగిన ఓ వివాహ వేడుకకు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లగా ఆ సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసారు. కాగా గురువారం భాధితులు గోపు ఉపేందర్‌రెడ్డి, గోపు వెంకట్‌రెడ్డి, కంది యాకుబ్‌రెడ్డి, తంగళ్లపెల్లి లలిత, చాడ నారాయణరెడ్డిల కుటుంబాలను పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి కలిసి మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. చోరీ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఇళ్లల్లో లేని సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఆయన వెంట ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకన్న, గ్రామ నాయకులు ఉన్నారు.

## జెపిఎస్‌ల సర్వీసులు రెగ్యులర్ చేయాలి



కేసముద్రం, మే 4, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతి కార్యదర్శుల సర్వీసులను రెగ్యులర్ చేసే దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని బిఆర్‌టియు కేసముద్రం మండలశాఖ అధ్యక్షుడు కందిపాటి నాగరాజు డిమాండ్ చేసారు. ఈమేరకు జెపిఎస్‌లు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని బిఆర్‌టియు ఆధ్వర్యంలో ప్రతినిధులు సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు గంధసిరి వెంకటేశ్వర్లు, వంగ సాగర్, కంచ కట్టయ్య, రమేష్, నరసయ్య, వెంకన్న, పెంటయ్య, రమేష్‌లతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుడికి ఆర్థిక సాయం



కేసముద్రం, మే 4, ప్రభాతవార్త

మండలంలోని ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి బాబు బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై చికిత్స పొందుతుండగా అతని బాల్య మిత్రులు ఆర్థికసాయమందించారు. ఎస్ఎస్‌సి 1999-2000 కేసముద్రం బ్యాచ్‌కు చెందిన బాబును అతని బ్యాచ్ మిత్రులు గురువారం పరామర్శించి రూ.25వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో పట్ల కరుణాకర్, వడ్డేపల్లిరమేష్, ఖాజాపాష, షేక్ సలీం పాల్గొన్నారు.

# పలు శాఖల అధికారులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష



**కేటీఆర్ పర్యటను విజయవంతం చేయాలి**
**కేటీఆర్ షెడ్యూల్‌పై మంత్రి ప్రత్యేక దృష్టి**
**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

నేడు వరంగల్‌కు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, చేనేత, పురపాలక పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు రానున్న సందర్భంగా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా చేపట్టనున్న ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ హనుమకొండ కలెక్టర్లు సీపీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. అనంతరం రేపు కేటీఆర్ చేతుల మీదుగా జరగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రదేశాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కలెక్టర్లు, సీపీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ బిఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయం, వైకుంఠధామం, కాజీపేటలో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలం భూమి పూజ జరిగే వరంగల్ నాయకుడు పెట్రోల్ బంకు ప్రాంతాన్ని సందర్శించారు. ఆయా చోట్ల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ గతంలో కనివినీ ఎరుగని రీతిలో వరంగల్ మహానగర అభివృద్ధికి రూ.2500 కోట్లకు పూగా నిధులు తెచ్చామని, సీఎం కేసిఆర్ ఆశిస్సులు, మంత్రి కేటీఆర్ హరీష్‌రావుల సహకారంతో రెండు వేలకు పైగా కోట్ల రూపాయలను ఖర్చు చేశామని వెల్లడించారు. కేటీఆర్ ఈ ఒక్క రోజే వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 181 కోట్ల 45లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీచేసిన జిల్లా కలెక్టర్




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎన్నికల యంత్రాల (ఈవీఎం) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరిసరాలను పరిశీలించి అన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఉన్నాయా లేవా చూశారు. ఏమైనా అవసరాలు ఉంటే సంబంధిత సిబ్బందికి తెలియపరిచాలని, పోలీస్, ఎన్నికల విభాగం వారికి ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈఆర్వో ఇన్‌చార్జి మన్సూర్ ఆలీ, జనగామ తహసీల్దార్ రవీందర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ గంగాభవాని, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త**

జిల్లాలో రెండవ విడతగా జరుగుతున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని భాస్కర్‌గడ్డలో నిర్మిస్తున్న 416 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను, జంగేడు రోడ్డు విస్తరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భాస్కర్‌గడ్డ వద్ద రూ. 22.48 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 416 డబుల్ బెడ్ రూం నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేశాలపల్లిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేసిన 544 డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద కనీస మౌలిక వసతులు సంప్ నిర్మాణం, విద్యుత్ వైరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారుల సమన్వయంతో మున్సిపల్ శాఖ అధికారులు త్రాగునీటి పైప్ లైన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పనులు నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. రూ. 4 కోట్లతో జంగేడు రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయటం జరిగిందని, రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో అవసరమైన భూమి సేకరణకు సామరస్యంగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు, ఆక్రమణలు తొలగించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్ అనిల్‌కుమార్, డీఈ పిఆర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# రామప్పను సందర్శించిన డిటిసిపి అధికారులు



**వెంకటాపూర్, మే 4, ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రఖ్యాతి పొంది, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని డిస్ట్రిక్ట్ టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారులు గురువారం సందర్శించారు. డైరెక్టర్ ఆఫ్ టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ హైదరాబాద్ కె. విద్యాధర్, జాయింట్ డైరెక్టర్ డి. రమేష్ బాబులు దేవాలయానికి రాగా వారికి సాదరని స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలోని మూల విరాట్ శ్రీ రామలింగేశ్వరుని సన్నిధిలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ రామప్ప దేవాలయం శిల్పకళా సంపదతో పాటు ఆలయ ప్రాశస్త్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిస్ట్రిక్ట్ టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ కె. రాజు, ఎల్.టి.పి జి. శ్రీనివాస్‌లు మరియు సర్వేయర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన పార్టీ అధినేత సీఎం కేసిఆర్

## పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

దేశ రాజధాని డిల్లీ వసంత విహార్‌లో అధునాతనంగా నిర్మించిన బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. కేసిఆర్ మొదట యాగశాలను సందర్శించి పూలు జల్లి నమస్కారం చేశాక మంగళ వాయిద్యాలు, వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య రిబ్బన్ కత్తిరించి నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఉన్న సీఎం కేసిఆర్ ఛాంబర్‌లో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర. ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రటరీ జనరల్ కే.కేశవరావు, మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, ఎంపిలు, బోగినపల్లి సంతోష్‌కుమార్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బోర్లకుంట వెంకట్, నేతకాని, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు హృదయపూర్వ శుభాకాంక్షలు తెలిపారు.

# నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, మే4, ప్రభాతవార్త**

విజయాలు అంత సులభంగా రావని నిరంతర సాధనతోనే అవి సాధ్యమవు తాయని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశమందిరంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ గ్రామపంచాయతీలుగా గెలుపొందాలను కుంటే సరిపోదని దానికి సరైన ప్రణాళికలు ఉండాలన్నారు. ప్రజల్లో అవగాహన అత్యంత ప్రధానమని, ప్రజల చైతన్యంతోనే సాధ్యమవుతుందన్నారు. ఇల్లాస్థాయి అధ్యయన బృందం ఏర్పాటు చేయాలని, అంశాలవారిగా గ్రామాలలో అభివృద్ధి పురోగతిని లెక్కించాలన్నారు. రోజువారి పారిశుద్ధ్యం మెరుగుపై ప్రధాన దృష్టిపెట్టాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సలహాలు, సూచనలు ఇస్తూ మార్గనిర్దేశం చేయాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 4,5 పంచాయతీలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యతలు మండలస్థాయి అధికారులకు కేటాయించాలన్నారు. అభివృద్ధిపై ప్రచారం చేపడుతూ ఫొటోస్, వీడియోలు తీయించాలన్నారు. సమ్మర్‌స్పోర్ట్స్ మొదలుపెట్టాలని, ఉపాధిహామి కూలీల సంఖ్య పెంచాలన్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి దన్‌సింగ్, ఉపసీఈవో నర్మద, ఎంపిడివోలు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కార్యకర్తలే నా కుటుంబం

**కడవరకు వారిని కాపాడుకుంటా**
**ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు**
**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితరాజు యాదవ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ముందస్తు ఆత్మీయ సన్నాహక సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక్కొక్క కార్యకర్తలను వారి ఆర్థిక పరిస్థితి ఎదుగుదలకు ప్రత్యేక తోడ్పాటు కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేదరికం నుండి వచ్చిన తనకు పేదల కష్టాలన్నీ తెలుసుకొని అందుకే వారి కష్టాల నుండి బయటకు తీసుకొచ్చేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తామని అలాగే నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రజలు, ముఖ్యంగా నా వెన్నంటే ఉండి నన్ను ఆదరిస్తున్న కార్యకర్తలను కడవరకు కాపాడుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కావటి కవితరాజుయాదవ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కంకణాల సదానందం, కార్యదర్శి కాశెట్టి వేణు, పొగాకు సదానందం, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



